విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

గురువారం 20 మార్చి 2025 8 పేజీలు

భవిష్యత్తు కమ్యూనిస్టులదే

చలసాని ఆశయాలకు పునరంకితం అవుదాం.. : దోనేపూడి శంకర్, జి కోటేశ్వరరావు



విశాలాంధ్ర-విజయవాడ: పోరాట యోధుడు చలసాని వెంకటరత్నం హత్య గావించబడి 53 సంవత్సరాలు గడిచిన కమ్యూనిస్టు పార్టీ విజయవాడలో అనేక ఎత్తుపల్లాలను సవిచూస్తూ అప్రతిహతంగా ముందుకు సాగుతోందని దీనిని ఎవరు ఆపలేరని, ఎన్ని రాజకీయ పార్టీలు ఉద్భవించిన భవిష్యత్తు కమ్యూనిస్టులదేనని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కృష్ణలంకలోని సీపీఐ కార్యాలయం చలసాని భవన్ వద్ద చలసాని వెంకటరత్నం 53వ వర్ధంతి కార్యక్రమం స్థానిక సీపీఐ శాఖ కార్యదర్శి మండలపు శ్రీనివాసరావు అధ్యక్షతన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి -మిగతా 2 లో ...

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : గురువారం సా॥ : 6:23
సహేరి : శుక్రవారం ఉ॥ : 4:53

'ఉపాధి' ఉన్నా... కూలీకి లేదు 'హామీ'-3

మర్రి అడుగులు టీడీపీవైపేనా?

- ఎమ్మెల్సీకి, వైసీపీకి మర్రి రాజశేఖర్ గుడ్‌బై
- పార్టీలో అడుగడునా అవమానాలే..?
- నియోజకవర్గాన్ని ప్రయోగశాలగా మార్చడంపై అసంతృప్తి

> వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ, ఆ పార్టీ సీనియర్ నాయకుడు మర్రి రాజశేఖర్ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. గత కొంత కాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చిన ఆయన బుధవారం కీలక నిర్ణయం తీసుకున్నారు. మర్రి రాజశేఖర్ రాజీనామా వ్యవహారం చిలకలూరిపేట నియోజకవర్గంలోనూ, వైసీపీలో దూమారాన్ని రేపింది.

విశాలాంధ్ర-చిలకలూరిపేట: వైఎస్సార్ సీపీ అవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతూ పార్టీ కష్టకాలంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా వ్యవహరించారు. నాటి ఉప ఎన్నికల్లో గెలుపు కోసం పాటుపడిన మర్రి రాజశేఖర్ పార్టీ పట్ల నిబద్ధతగా వ్యవహరించారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఆయనకు ప్రతి విషయంలోనూ వైఎస్సార్ సీపీ నుంచి సరైన ఆదరణ కరువైందని ఆయన అనుచరులు చెబుతున్నారు. వైసీపీలో ఆయన పడ్డ అవమానాలు, సరైన ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం తదితర అంశాలతో పాటు, ఇటీవల కనీస సమాచారం ఇవ్వకుండా మాజీ మంత్రి విడదల రజినిని తిరిగి చిలకలూరిపేట సమన్వయకర్తగా నియమించటంతో -మిగతా 2 లో ...

'ఉపాధి'తో రైతులకు ఊతం

ఉపాధి హామి ద్వారా పండ్లు, పూల తోటల పెంపకం : కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ (కృష్ణలంక) : ఉపాధి హామి ఊతంతో చిన్న సన్నకార రైతులకు నూరు శాతం సబ్సిడి క్రింద ఉద్యాన పంటలను చేపట్టి ఆర్థిక పరిపుష్టి కల్పిస్తున్నామని జిల్లాలో ఈ ఏడాది సుమారు 1300 ఎకరాలలో పండ్లు, పూలు, మునగ తోటల పెంపకాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ద్వారా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామ సమీపంలో చేపట్టిన డ్రాగన్ ఫ్రూట్, నిమ్మ, తోటలను బుధవారం కలెక్టర్ పరిశీలించి రైతులతో ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా డ్రాగన్ ఫ్రూట్ సాగును చేపట్టిన కోనంగి భారతి, నిమ్మ సాగును చేపట్టిన కోనంగి తిరుపతమ్మలు మాట్లాడుతూ తాము తోటల పెంపకానికి -మిగతా 2 లో ...

టీబీ ముక్త్ జిల్లానే లక్ష్యం

గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా కొల్లిపర మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ ఎస్.నాగ లక్ష్మి తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహాతో కలసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఇన్ అండ్ అవుట్ పేషెంట్ల నమోదు వివరాల రిజిస్టర్లను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని పలు విభాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గర్భవతులకు సంబంధించి అందిస్తున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేసి వారికి అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు సంబంధించిన పేషెంట్ చార్టలను పరిశీలించి రోగులకు మంచి వైద్యం అందించాలని సూచించారు. అనంతరం సామాజిక కేంద్రంలో టీబీ జబ్బుతో చికిత్స పొందుతున్న రోగులకు ఎంఆర్ ఫ్యూచర్ ఫౌండేషన్ సంస్థ ద్వారా పౌష్టికాహార కిట్లను అందించే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనిషి ఊపిరితిత్తులను దెబ్బతీసి మరణానికి గురి చేసే టీబీ జబ్బు ఒకప్పుడు ప్రాణాంతకంగా ఉండేదన్నారు. నేడు ప్రభుత్వం మంచి ప్రభావవంతమైన మందులను టీబీ రోగులకు ఉచితంగా -మిగతా 2 లో ...

'పది' పరీక్షా కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర-నరసరావుపేట: నకరికల్లులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా సరళిని బుధవారం పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేశారా? త్రాగునీరు, ప్రాథమిక చికిత్స కేంద్రం తదితరములు ఉన్నాయా లేదా అని సంబంధిత సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అక్కడ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిని చంద్రకళ, హై స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

త్వరలో 'మంగినపూడి' ఉత్సవాలు

ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ బాలాజీ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : నగరంలోని కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం ఉదయం బీచ్ ఉత్సవాల నిర్వహణపై సంబందిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీకె. బాలాజీ మంగినపూడి బీచ్ ఉత్సవాలను గతంలో ఎలా నిర్వహించారో అధికారులను వివరాలు అడిగారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించే కలెక్టర్ల కాన్ఫరెన్స్ తర్వాత రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రతో బీచ్ ఉత్సవాలపై చర్చించి నిర్వహణ తేదీలను నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలు ఒకరోజు నిర్వహించాలా లేదా 3రోజులు నిర్వహించాలా

అనే అంశంపై మంత్రితో చర్చించి గతంలో లా మ్యూజికల్ నైట్, ఫుడ్ స్టాల్స్, జెయింట్ వీల్, కొలంబస్ వంటి పిల్లలు ఆడుకునే ఎగ్జిబిషన్, హ్యాండీ క్రిఫ్ట్స్, హెలికాప్టర్ రైడింగ్, గుర్రపు స్వారీ, వాటర్ స్పోర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, 100 అడుగుల దోసె, బీచ్ కబడ్డీ, మంచి నీరు, మరుగుదొడ్లు, గ్రీన్ రూంలు, వేదిక తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్తు కమ్యూనిస్టులదే

ముఖ్య అతిథిగా విచ్చేసిన దోనేపూడి శంకర్ మాట్లాడుతూ చలసాని వెంకటరత్నం తన జీవిత చర మాంక దశ వరకు సంఘ వ్యతిరేక శక్తులతో రాజీలేని పోరాటం సాగించారని అన్నారు. కమ్యూనిస్టుల త్యాగాలతో విజయవాడ నగరం పునీతనమైందని మహిళల మాన, ప్రాణ రక్షణకు నాటి చంద్ర రాజేశ్వరరావు నుంచి చలసాని వెంకటరత్నం వరకు తమ ప్రాణాలను సహితం వద్దారని అన్నారు. కమ్యూనిస్టులు పోరాటాలు లేకుండా నగరం మనుగడ సాగించలేదని అన్ని రాజకీయ పార్టీల పాలన చూసిన ప్రజలు విసిగిచెందారని, రాబోయే రోజుల్లో పాలన కమ్యూనిస్టులకు ప్రజలు అప్పగిస్తారని జోస్యం చెప్పారు. ఇదే చలసానికి మనం అందించేటువంటి నిజమైనటువంటి నివాళి అని ఆయన ఆశయ సాధనకు అంకితం కావాలని, ప్రతి ఒక్క కార్యకర్త ఆయన ఆశయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ చలసాని హత్య గావించబడిన తర్వాత విజయవాడ నగరాన్ని కమ్యూనిస్టులు కైవసం చేసుకుని ప్రజలకు గొప్ప పరిపాలన అందించిన విషయం నగరం ప్రజలందరికి తెలుసన్నారు. మరల కమ్యూనిస్టులు పాలన ప్రజలు కోరుకుంటున్నారని ఆ వైపుగా రానున్న కాలంలో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేసుకుని పూర్వపువైభవాన్ని పొందేందుకు నగరంలో సీపీఐ ముందుకు సాగుతోందని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కోరారు. అంతకుముందు చలసాని చిత్రపటానికి జిల్లా, నగర కార్యదర్శులు దోనేపూడి శంకర్, జి కోటేశ్వరరావు, నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, డివిజన్ శాఖ కార్యదర్శి మండలపు శ్రీనివాసరావు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించార ఈ కార్యక్రమంలో యంశర్మ, ఇటిక్యాల శివ, పివి రమణ కుమార్, కనిగిరి కొండ, తొలి లక్ష్మణ, పివి రమణ కుమార్ , మానం ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు

త్వరలో 'మంగినపూడి' ఉత్సవాలు

అయ్యే ఖర్చుల అంచనాల నివేదిక సిద్ధం చేయాలన్నారు. గతంలో బీచ్ ఉత్సవాలకు పర్యాటకులు విపరీతంగా రావడంతో రాకపోకలకు చాలా ఇబ్బంది పడిన దృష్ట్యా అది పునరావృతం కాకుండా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉందన్నారు. ప్రత్యామ్నాయంగా పార్కింగ్ ప్రదేశం దూరంగా ఉంచి బయట నుండి వచ్చే పర్యాటకుల వాహనాలను అక్కడ నిలిపివేసి, అక్కడి నుండి ప్రభుత్వ వాహనాల్లో సముద్ర తీరం వద్దకు చేర్చే ఏర్పాట్లు చేయాలని ఆలోచన ఉందన్నారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ, రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకులు మల్లికార్జునరావు, జెడ్పీసీఈఓ కన్నమనాయుడు, ఆర్డీఓ స్వాతి, మెప్మా పీడి సాయిబాబా, డిపిఓ అరుణ, పర్యాటక అధికారి రామ్‌లక్ష్మణ్, పంచాయితీ రాజ్ ఎస్ఈ రమణరావు, కమిషనర్ పాల్గొన్నారు.

'ఉపాధి'తో రైతులకు ఊతం

గుంతలు తీయడం, మొక్కల కొనుగోలు, మొక్కలు నాటడం, పాదులు తీయడం, నీరు పోయడం, ఎరువులు వేయడం దుక్కి దున్నడానికి అవసరమయ్యే పూర్తి ఖర్చులను ఉపాధి హామి పథకం ద్వారా పొందినట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు 1300 ఎకరాల్లో జాతీయ ఉపాధి హామి పథకం ద్వారా పండ్లు, పూలు, మునగ తోటల సాగును చేపట్టేలా రైతులను ప్రోత్సహించడం జరిగిందన్నారు. మామిడి, జామ, నిమ్మ, సపోట, నారింజ, సీతాఫలం, డ్రాగన్ ఫ్రూట్, జీడిమామిడి, దానిమ్మ, నేరేడు, ఆపిల్‌బేర్, వంటి పండ్ల తోటలతో పాటు మునగ, పామాయిల్ పెంపకాన్ని చేపట్టినట్లు తెలిపారు. రైతులు వారికి అవసరమైన నాణ్యత గల పూలు, పండ్ల, మొక్కలు, ఎరువులను నేరుగా కొనుగోలు చేసుకునేందుకు ఖర్చును ఉపాధి హామి పథకం నిధుల ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధిహామి పథకం పీడీ రాము, ఇన్‌చార్జ్ ఎంపీడీవో నాంచారయ్య, జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ ఉషారాణి, సూపర్‌వైజర్ వెంకటేశ్వరరావు, ఏపివో వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్ సాయికృష్ణ, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ వంశీకృష్ణ, స్థానిక రైతులు పాల్గొన్నారు.

టీబీ ముక్త్ జిల్లానే లక్ష్యం

అందించి వారు వాటిని క్రమం తప్పకుండా సేవించే విధంగా వైద్యశాఖతో పర్యవేక్షించడం కూడా జరుగుతుందన్నారు. ఈ జబ్బు రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి ఎక్కువగా ప్రాణ నష్టాన్ని కలిగిస్తుందని, అందువల్ల వారికి ఇమ్యూనిటీ పెరిగేందుకు మంచి ఆహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఉచితంగా అందిస్తున్న మందులను ఆరు నెలల పాటు క్రమం తప్పకుండా రోగి తీసుకుంటే జబ్బు పూర్తిగా నయం అవుతుందని తెలుపుతూ ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. రోగి మందులను క్రమం తప్పకుండా తీసుకునేందుకు ఆశా వర్కర్లు విధులు నిర్వహిస్తు న్నారని, అందుకు వారికి అదనంగా మాసానికి వెయ్యి రూపాయలు కూడా ప్రభుత్వం అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్, డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ, డీసీహెచ్ఎస్ మయానా మస్జిదాబి, ఎంఆర్ ఫ్యూచర్ ఫౌండేషన్ సంస్థ మేనేజింగ్ ట్రస్టీ మేఘన రెడ్డి, సర్పంచ్ పిల్లి రాధిక, కొల్లిపర తహశీల్దార్ సిద్ధార్థ, ఎంపీడీఓ విజయలక్ష్మీ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి చలసాని వెంకటరత్నం

చలసాని 53వ వర్ధంతిలో నేతలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ (కృష్ణలంక) : పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అమరజీవి చలసాని వెంకటరత్నమని సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు, సీపీఐ 17, 18 డివిజన్ల ఇన్‌ఛార్జ్ సంగుల పేరయ్య అన్నారు. కృష్ణలంక చలసాని నగర్‌లోని సిద్ధెం కృష్ణారెడ్డి భవన్ వద్ద 17, 18 డివిజన్ల సీపీఐ శాఖల ఆధ్వర్యంలో సంగుల పేరయ్య అధ్యక్షతన చలసాని 53వ వర్ధంతి కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ 18వ డివిజన్ కార్యదర్శి చలసాని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం 17వ డివిజన్ కార్యదర్శి సయ్యద్ సుభానీ, స్థానిక సీనియర్ నాయకులు జల్ది చిన్నారావు చలసాని చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పేరయ్య మాట్లాడుతూ నాటి భాస్కరరావు పేటలో నివసిస్తున్న పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన ముఠా కార్మిక రంగంలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్న ప్రజలకు అండగా కమ్యూనిస్టు భావజాలంతో చలసాని నిలిచారని, ఇది నచ్చని కొందరు రాజకీయ గూండాలు, సంఘవిద్రోహులు ఆయన్ను బలిగొన్నారని తెలిపిన ఆయన చలసాని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ సహాయ కార్యదర్శి కూరాకుల స్టాలిన్, 18వ డివిజన్ సహాయ కార్యదర్శి గుంజా క్రాంతికుమార్, 18వ డివిజన్ కోశాధికారి పాశం ఆంజనేయులు, 17వ డివిజన్ సహాయ కార్యదర్శి తోట ప్రవీణ్, 17వ డివిజన్ కోశాధికారి సూడపనేని అర్జున్, 18వ డివిజన్ ఏఐవైఎఫ్ అధ్యక్షుడు షేక్ నజీర్, 18వ డివిజన్ ఏఐవైఎఫ్ కార్యదర్శి సంగుల నాగబాబు, 18వ డివిజన్ ఏఐవైఎఫ్ కోశాధికారి మేడెబోయిన వెంగళరావు, బ్రాంచ్ కమిటీ సభ్యులు మహంకాళి జగన్నాథం, కుంభా దుర్గారావు, పొట్నూరి సూరిబాబు, చలసాని ఆటో స్టాండ్ అధ్యక్షుడు గొట్టిముక్కల నాగేశ్వరరావు, శ్రీవిజయవాడ టాక్సీ సొసైటీ వర్కర్స్ యూనియన్ సభ్యులు కూరాకుల రవి, కూరాకుల డేవిడ్ రాజు, పార్టీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మర్రి అడుగులు టీడీపీవైపేనా...?

రాజశేఖర్ తీవ్ర స్థాయిలో మనస్థాపానికి గురైనట్లు కనిపిస్తోంది. కర్షుడి చావుకు కారణాలు ఎన్నో అన్నట్లు మర్రి రాజశేఖర్ పార్టీని వీడటం వెనుక వైఎస్సార్ సీపీ స్వయంకృతాపరాధమే ప్రధాన కారణంగా చెప్పవచ్చు.

అడుగడుగునా అవమానాలే...

మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సోమేపల్లి సాంబయ్య వారసుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించిన మర్రిరాజశేఖర్ .... పేదల లాయర్‌గా పిలుచుకొనే వారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన ఇండిపెండింట్ అభ్యర్థిగా తొలిసారి పోటీ చేసిన మర్రిరాజశేఖర్, టీడీపీకి చెందిన ప్రత్తిపాటి పుల్లారావుపై గెలిచారు. ఆయన పాలన కాలంలోనే నియోజకవర్గంలో అంతర్గత రోడ్లు, లోలెవల్ చాప్టాలు, పసుమర్రు, నరసరావుపేట, చిరుమామిళ్ల లాంటి పెద్ద బ్రిడ్జిలు ఏర్పాటయ్యాయి. ఆ తర్వాత వైసీపీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీలో చేరిన మర్రి రాజశేఖర్ పార్టీలో కీలక నేతగా వ్యవహరించారు. కాని అనూహ్యంగా 2019 ఎన్నికల్లో ఎన్ఆర్ ఐ విడదల రజిని పార్టీలో చేరిన కొద్ది రోజుల్లోనే టికెట్ కేటాయించారు. ఎన్నికల్లో ఆమెను గెలిపిస్తే ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రిని చేస్తానని వైసీపీ అధినేత జగన్ ఎన్నికల సభలో హామీ ఇచ్చారు. మంత్రి పదవి మాట దేవుడెరుగు. ఐదేళ్ల కాలంలో విడదల రజినిని మంత్రిగా చేసి రాజశేఖర్‌కు ఎమ్మెల్సీ ఇవ్వడానికి సైతం వెనుకంజ వేశారు. ఎన్నికలకు ముందు ఏడాదిలో మర్రి కి కేవలం ఎమ్మెల్సీ పదవితోనే సరిపెట్టారు. ఐదేళ్ల పాటు అధికారం ఉన్నా మర్రి రాజశేఖర్ వర్గం ప్రతిపక్షంలో కన్నా దారుణమైన పరిస్థితి అనుభవించారు. అప్పట్లోనే పలు మార్లు వివిధ పార్టీల అధినేతల నుంచి తమ పార్టీలోకి రావాలని ఆహ్వానం వచ్చినా మర్రి రాజశేఖర్ నిరాకరించారు. కాని ప్రతి సందర్భంలోనూ ఎదురైన అవమానాలతో పార్టీ వీడినట్లు తెలుస్తోంది.

టీడీపీవైపే మొగ్గు...!

గతం నుంచి నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, గుంటూరుకు చెందిన మరో కేంద్రమంత్రితో మర్రికి ఉన్న సంబంధాల దృష్ట్యా టీడీపీలోకి వెళ్లే అవకాశాలు ఉన్నట్లు చెబుతున్నారు. ఇప్పటికే ఈ విషయంపై టీడీపీ అధిష్టానంతో చర్చించినట్లు చెబుతున్నారు. కార్యర్తలు, అనుచరులతో సమావేశాల అనంతరం టీడీపీలో చేరే అవకాశం ఉంది.

క్యాడర్ మొత్తం చెల్లాచెదురు

మూలిగే నక్కపై తాటిపండు పడ్డ విధంగా తయారైంది వైసీపీ పరిస్థితి. పార్టీ నియోజకవర్గంలో చేసిన ప్రయోగాలతో క్యాడర్ మొత్తం చెల్లాచెదురైంది. 2019 ఎన్నికల్లో చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి గెలిచి మంత్రి పదవి దక్కించుకున్న విడదల రజిని గత ఎన్నికలకు ఆరునెలల ముందే గుంటూరులో సీటు కేటాయించారు. ఆమె అనంతరం మల్లెల రాజేష్‌నాయుడును సమన్వయకర్తగా నియమించి, అతన్ని మార్చి ఎన్నికలకు ముందు గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడుకు టికెట్ కేటాయించారు. మల్లెల రాజేష్‌నాయుడు వైసీపీకి చెందిన కొంతమంది మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలతో టీడీపీలోకి చేరిపోయారు. దీంతో వైసీపీ అభ్యర్థిగా ఉన్న కావటి మనోహర్‌నాయుడు ఓటమి పాలయ్యారు. ఎన్నికల అనంతరం పార్టీ ఇన్‌చార్జిగా ఉన్న కావటి మనోహర్ నాయుడును తప్పించి, తిరిగి విడదల రజినిని చిలకలూరిపేట పార్టీ ఇన్‌చార్జిగా నియమించారు. ఈ క్రమంలోనే పార్టీలో అనేక మంది సీనియర్లు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఇప్పటి వరకు వైసీపీలో ఉన్న క్యాడర్ దాదాపుగా మర్రి రాజశేఖర్ అనుచరులే. మర్రి రాజశేఖర్ కూడా పార్టీ మారితే వైసీపీ మరింతగా బలహీనపడే అవకాశం ఉంది.

గ్రామ పంచాయతీ కార్యాలయము, ఆకునూరు

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం: 10/2025 తేది: 19-03-2025

కృష్ణాజిల్లా, ఉయ్యూరు మండలం, **ఆకునూరు** గ్రామ పంచాయతీ 2025-2026 సంవత్సరమునకు ఈ దిగువన ఉదహరించిన షెడ్యూలు దాఖలా టెండర్లు ను **ది:25-03-2025** వ తేది అనగా మంగళవారం ఉదయం 10:30 గం.ల నుండి మధ్యాహ్నం 12:00 గం.ల వరకు ఆకునూరు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 01:00 గం.లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధారావత్తు (ఒక్కరికి)	రిమార్కులు
1.	స్వీపర్స్- 8	2025-2026 సం॥	200/-	కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై పని చేయుటకు
2.	ట్యాంక్ ఆపరేటర్స్- 2	2025-2026సం॥	200/-	
3.	ఎలక్ట్రీషియన్ - 1	2025-2026సం॥	200/-	
4.	నీటి సరఫరా సామాగ్రి	2025-2026సం॥	1000/-	
5.	ప్రజా ఆరోగ్యం కన్సర్ జెన్సి సామాగ్రి	2025-2026సం॥	1000/-	

గమనిక: 1. టెండరులో పాల్గొనే వారికి పని గురించి గతములో అనుభవము కలిగి ఉండవలెను.
2. గ్రామ పంచాయతీ నగదు నిల్వను బట్టి రోజు వారి వేతనములు చెల్లించబడును.
3. G.S.T మరియు I.T సర్టిఫికెట్లు టెండర్లు దాఖలు చేయువారువిధిగా ఇవ్వవలసియున్నది.
4. పాత టెండరుదారులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించిన తదుపరి మాత్రమే కొత్తవారికి పేమెంట్ చేయబడును. 5. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనగలరు.

సం/- శ్రీ **కె.సురేష్ బాబు,** పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, ఆకునూరు.

పాస్‌పోర్టు పోయినది

నేను ఒబ్బిరెడ్డి వెంకటరావమ్మ W/o ఒబ్బిరెడ్డి వెంకటరెడ్డి. మా స్వ గ్రామం ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం అల్లూరు గ్రామం. పని నిమిత్తం అల్లూరు గ్రామం నుంచి జుజ్జూరు గ్రామానికి **ది.27-02-2025** వ తేదీన బైక్ పై వెళ్తున్న క్రమంలో మార్గ మధ్యలో **4555735** నంబరు గల పాస్ పోర్ట్ జారిపోయినది. ఎవరికైనా దొరికినయెడల ఈ దిగువ నెంబరుకు ఫోన్ చేసి తెలుపగలరు.

ఫోన్ నెంబర్ : **9391479738**

ప్రకటన

నా క్లయింటు అయిన రాజస్థాన్ రాష్ట్రం, శీల్ల, బర్మర్, ముంబారి కాపురస్తులు **Saram Kanwar, W/o. Champa Lal** గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా..

ది.28-03-1983వ తేదీన బెల్లపు రవీంద్రనాద్ గారి భార్య బెల్లపు తులసీబాయి గారి పేర విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, **దస్తావేజు నెం.2373/1983**రుగా రిజిస్ట్రేషన్ కాబడిన రీత్యా సదరు **బెల్లపు తులసీబాయి** గారికి సర్వ హక్కులతో సంక్రమించిన గొల్లపూడి గ్రామ **ఆర్.ఎస్. నెం.434-1ఎ అండ్ 1బి దాఖలా చ.గ. 347లు** సంక్రమించి ఆ తదాది నుండి వారు సర్వ, సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో అనుభవించుచూయున్న షెడ్యూలాస్తిని యితరులెవ్వరికైనా విక్రయించుటకు విక్రయ ప్రయత్నము చేయగా నా క్లయింటు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వారి వలన విక్రయ ఖరారు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు సిద్ధముగా యున్నారు. కావున షెడ్యూలు స్థిరాస్తి కొనుగోలుపై ఎవ్వరికైనా ఏ విధమైన అభ్యంతరములు, క్లయిములు, కోర్టు డిక్రీలు, హక్కులు, బాధ్యతలు, జాయింటు భాగలబ్ధ తగాయిదాలు, పాసేజి రైట్స్ మొదలగునవి ఉన్నచో యీ ప్రకటన వెలువడిన **తేదీనుండి 7 దినములలో** యీ క్రింది అడ్రస్‌కు లిఖిత పూర్వకముగా రిజిష్టరు పోస్టు ద్వారా తెలియజేయ వలెను. అట్లు నిర్ణీత గడువు లోగా ఎవ్వరునూ ఎట్టి అభ్యంతరములు తెలియపరచనిచో నా క్లయింటు షెడ్యూలు ఆస్తిని నిర్వివాద ఆస్తిగా పరిగణించి నా క్లయింటు పేరుతో గాని, నా క్లయింటు కోరిన వారి పేరుతో గాని స్థిరాస్తి యజమాని ద్వారా రిజిష్టరు క్రయ దస్తావేజును పొందగలరనియూ, గడువు తదుపరి వచ్చు ఎట్టి అభ్యంతరములు నా క్లయింటును బైండు చేయజాలవనియూ తెలియజేయడమైనది.

షెడ్యూలు : ఎన్.టి.ఆర్.జిల్లా (లోగడ కృష్ణాజిల్లా) ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ పంచాయితీ ఏరియా, గొల్లపూడి గ్రామ **ఆర్.ఎస్. నెం.434-1ఎ అండ్ 1బి దాఖలా చ.గ. 347లు** స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు:- తూర్పు:** రోడ్డు అ.60-5 లు, **దక్షిణం:** యం. డి. మస్తాన్ వగైరాల ఆస్తి. అ.52-0 లు, **పడమర:** చదలవాడ జగన్మోహనరావు గారి ఆస్తి.అ.60-5 లు. **ఉత్తరం:** రోడ్డు.అ.52-0 లు. యీ నాలుగు హద్దుల మధ్య చ.గ. 347లు ఖాళీ స్థలము, సదరు స్థలముపై యావత్తు యీజ్‌మెంటు హక్కులతో సహా.

ISMAIL KHAN, B.Com., L.L.B.
Advocate, #39-3-2, R.K.Plaza, Mosque Street, Labbipet, NTR Dist,
Vijayawada - 520001, Andhra Pradesh.
Ph : 9493851966.

రెండవ వైన్ షాపు వద్దు: సర్పంచ్

విశాలాంధ్ర-పెదపారుపూడి : పెదపారుపూడిలో నాలుగు రోడ్ల కూడలి సమీపంలో మద్యం షాపు ఒకటి ఏర్పాటు చేసి ప్రభుత్వ అనుమతితో నడుపుతున్నారు. ఇటీవల పెదపారుపూడి మండలానికి కే ఆర్ ఎస్ /జికే/ 11 గీత కులాల తరపున ప్రభుత్వం ఒక మద్యం షాప్ కి అనుమతి ఇవ్వటం జరిగిందనే విషయం తెలుసుకున్న గ్రామస్తులు కొంతమంది అదే గ్రామంలో రెండవ మద్యం దుకాణం వద్దని ఆ గ్రామ సర్పంచ్ చప్పిడి సమీరా ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల కూడలి వద్ద కొద్దిసేపు ధర్నా చేశారు.ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి ధర్నా వద్దకు చేరుకుని ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చేయటం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోను దుర్గా నరేష్

విశాలాంధ్ర-విజయవాడ: మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోను దుర్గ నరేష్ కోరారు.ప్రభుత్వ ఉద్యోగాలు, రాజకీయాలు తో పాటు ఇతర రంగాలలో ఈ రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన కోరారు. ఢిల్లీలోని ఏపీ భవన్‌లో ఆంధ్ర ప్రదేశ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహిళా శంఖారావం జరిగిన నేపధ్యంలో బుధవారం బోను దుర్గా నరేష్ విజయవాడలోని తన కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్ళలన్నదే తమ లక్ష్యం అని చెప్పుకొచ్చారు. శంఖారావంకు అనూహ్య స్పందన వచ్చిందని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఎంతో కాలంగా 50 శాతం రిజర్వేషన్ల గురించి పోరాడుతున్నట్లు ఆయన చెప్పారు. దీనిపై పార్లమెంట్‌లో చట్టం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లు ఈటెల రాజేందర్, పార్థసారథి, నాగరాజు, ఆర్ కృష్ణయ్య, మల్లు రవి, బీద మస్తాన్, బాల నాయక్ తదితరులు పాల్గొని పార్లమెంట్లో బిల్లు పాస్ అయ్యే విధంగా తమ వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారన్నారని తెలిపారు.

62వ డివిజన్‌లో చలసాని వెంకటరత్నం వర్ధంతి

విశాలాంధ్ర-విజయవాడ: ఉద్యమ నేత చలసాని వెంకటరత్నం 53వ వర్ధంతి కార్యక్రమం స్థానిక ప్రకాష్ నగర్ 62వ డివిజన్ భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం చలసాని భవన్ బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి నగర కార్యవర్గ సభ్యులు 62వ డివిజన్ కార్యదర్శి లింగా బత్తిన శివకుమార్ అధ్యక్షత వహించి చలసాని వెంకట రత్నం పార్టీకి చేసిన సేవలు ప్రాణ త్యాగం చేసిన విధానాన్ని వివరించారు. వెంకటరత్నం విగ్రహానికి డివిజన్ సహాయ కార్యదర్శి పల్లె పెద లక్ష్మయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వంకాయలపాటి అబ్రహం, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కూతల మల్లాద్రి, పల్లె రమేష్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చిన్న తిరునాళ్లలో అపశృతి

జెయింట్ వీల్ తొట్టి ఊడి ఒకరు మృతి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు/ వత్సవాయి: పెనుగంచిప్రోలు చిన్న తిరుణాలలో ఎగ్జిబిషన్లో జెయింట్ వీల్ తొట్టి ఊడి ఒకరు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల ప్రకారం వత్సవాయి మండలం కొత్త వేమవరం గ్రామానికి చెందిన గింజుపల్లి సాయికుమార్ (30), గోపీ చంద్ అన్నదమ్ములు మంగళవారం తిరుపతమ్మ అమ్మవారి తిరుణాల వద్ద అన్నదమ్ములు ఇద్దరు కలిసి క్రాస్ వీల్ ఎక్కి తిరుగుతూ ఉండగా ఒక్కసారిగా బకెట్ ఓడి సిసి రోడ్డుపై పడిపోవడంతో గింజుపల్లి సాయికుమార్ అక్కడికక్కడే మృతి చెందారు. గోపీచంద్ కాలు చేయి విరగడంతో 108లో ప్రభుత్వాసుపత్రికి తరలించి మెరుగైన చికిత్సకోసం విజయవాడ ఆస్పత్రికి తరలించారు.

ఉద్యోగం సాధించి మృత్యువుకి చేరువయ్యాడు :

సాయికుమార్ తన విద్యను పూర్తిచేసి హైదరాబాదు ప్రైవేట్ సంస్థలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగ విధులు నిర్వర్తిస్తున్నాడు. తన సోదరుడు గోపీచంద్ బీటెక్ చదువుతున్నాడు తల్లిదండ్రులు లక్ష్మీ శ్రీనివాసులు కాయ కష్టం చేసుకుని కుమారులను చదివించారు. కుటుంబానికి అండగా ఉంటాడు అనుకున్న పెద్దకొడుకు మృత్యువాత పడటంతో తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు.

శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర- కంచికచర్ల: ఏపీ మార్క్ ఫెడ్, నాఫెడ్ అధ్వర్యంలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో శనగల కొనుగోలు కేంద్రాన్ని కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం మార్క్ ఫెడ్ డీఎం కె. నాగమల్లిక ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్క్ ఫెడ్ డీఎమ్ నాగమల్లిక మాట్లాడుతూ ముఖ్యమంత్రి యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతు కూడా తమకు కేటాయించిన తేదీ ప్రకారంకొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చి తమ పంటను విక్రయించుకోవచ్చని, శనగలు క్వింటాలుకు ప్రభుత్వం మద్దతుధర 5650 రూపాయలకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. రైతులు వద్ద నుండే మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశిత నాణ్యతాప్రమాణాలు కలిగిన శనగలు మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుందని, నాణ్యత ప్రమాణాలు ఇతర వ్యర్థ పదార్థాలకు 1 శాతం, దెబ్బతిన్న పప్పుదినుసు లకు 3శాతం, కొద్దిగా దెబ్బ తిన్న, రంగులేని పప్పుదినుసులకు 4శాతం, పక్వానికిరాని, ముడత, కుంచించుకు పోయిన పప్పుదినుసు లకు 3శాతం, ఇతర పప్పుదినుసు లకు 3శాతం, పురుగు పట్టిన పప్పుదినుసులకు 4శాతం,తేమ 14 శాతం చూడటం జరుగుతుందని, నగదు రైతు బ్యాంకు ఖాతాలో నేరుగా చెల్లించడం జరుగు తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. శనగల కొనుగోలు ప్రారంభ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎస్ శ్రీనివాస్, సూపర్వైజర్ కే. నరేష్ కుమార్, రైతులు, యార్డు సిబ్బంది పాల్గొన్నారు.

'ఉపాధి' ఉన్నా...కూలీకి లేదు 'హామీ'

పనులు చేస్తున్నా...ఫలితం దక్కని వైనం



విశాలాంధ్ర, విస్సన్నపేట : ప్రతి పేద కుటుంబానికి కరవు సందర్భాల్లో పని భద్రత కల్పించాలి. ఇందుకు వామపక్షపార్టీలు పార్లమెంటులో పోరాడి ఉపాధి హామీ పథకం సాధించారు. కేంద్రప్రభుత్వం ఈ పథకాన్నే మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం(నరేగా)గా అమలు చేస్తోంది. పేద కుటుంబాలకు చెందిన కూలీలు ఈ పథకం ద్వారా ప్రభుత్వం సూచించిన పనులు చేసి, కూలీ నగదు పొందేందుకు అవకాశం లభించింది. పని దొరకని కూలీలచే పనులు చేయిస్తున్న ప్రభుత్వం వారు చేసిన పనులకు సంబంధించిన నగదు చెల్లింపులో మాత్రం అలసత్వం వహిస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లావ్యాప్తంగా ప్రతిరోజూ కూలీలను తీసుకెళ్లి సాగునీటి చెరువులు, పంట కాలువలు తదితర అన్ని పనులు చేయిస్తున్నారు. వేసవి ఎండతీవ్రత పెరిగిన నేపథ్యంలో ఇప్పటికే కూలీలు పనులు నిర్వహించేందుకు వాతావరణం అనుకూలించటంలేదు. ఈ ఏడాది జనవరి నెల నుంచి ఇప్పటి వరకు కూలీలకు చెల్లించాల్సిన నగదు ఎప్పుడు జమ చేస్తారన్న విషయంలో అధికారులకు సైతం స్పష్టత లేకపోవటం పట్ల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి ఒక్కరికీ కనీసం 200 పనిదినాలు కల్పించామని చెబుతున్న అధికారులు ఇప్పటికే సుమారు వంద రోజులుగా పని చేయిస్తూ ఒక్కరోజు కూలీ కూడా చెల్లించలేదు సరికదా, మరుసటి రోజు పనులు అప్పగిస్తున్నారు. జిల్లాలోని ఒక్క విస్సన్నపేట మండలంలోనే సుమారు రూ.20లక్షలకు పైగా కూలీలకు నగదుగా చెల్లించాల్సి ఉండగా, జిల్లావ్యాప్తంగా ఈ మొత్తం రూ.కోట్లలోనే ఉంటుందని అంచనా. ఇటీవల తిరువూరు శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు ఈ పథకం ద్వారా పెద్దఎత్తున అవినీతి జరుగుతోందనే విషయాన్ని అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించారు. దీనితోపాటు తాము చేసిన కూలీపనులకు సంబంధించిన నగదు కూడా చెల్లించాలనే విషయాన్ని ప్రస్తావిస్తే మరింత బాగుండేదనే అభిప్రాయాన్ని నరేగా లబ్దిదారులు వ్యక్తం చేస్తున్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హోమ్ లోన్ సెంటర్-1 (ఆర్ఏసిపిసి-1), కె.కె.టవర్స్, మొదటి అంతస్తు, యం.జి.రోడ్డు, విజయవాడ-520 010, ఎన్టీఆర్ జిల్లా.

సవరణ

ది.11-03-2025 తేదీన ఈనాడు దిన పత్రికలో ప్రచురితమైన జి. నిఖిత యొక్క వాహనము Skoda Slavia Amition 1.0 TSI AT కు సంబంధించిన ఇ-ఆక్షన్ సేల్ తేది:19-03-2025 కి బదులుగా తేది:21-03-2025 సమయం: ఉ॥ 10 గం॥ల నుండి మ॥12 గం॥లకు మార్పు చేయటం జరిగినది. మిగిలిన వాటిలో ఎటువంటి మార్పులేదు.

ప్రదేశం:విజయవాడ, తేది:19-03-2025 అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, ఘంటశాల మండలం, చినకళ్లేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో 2025-26 సం॥నకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు కాంట్రాక్టు లేబరు పద్దతి పై (2) ఇద్దరు వ్యక్తులు సేవలు వినియోగించుకొనుటకు **ది. 21-03-2025 శుక్రవారం ఉదయం 11 గంటల వరకు** గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద సీల్డు టెండర్లు కార్యదర్శి వారి సమక్షంలో గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1 గంటకు హాజరైన టెండరు దార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును.

వ. నెం.	పని వివరములు	కావల సినవారి సంఖ్య	టెండరు కాలపరిమితి	ధరావత్తు లేక తత్సమాన హామీ
1.	రక్షిత మంచి నీటిసరఫరా కం.ఎలక్ట్రీషియన్	01	1-4-2025 31-3-2026 వరకు	1000/- లేక హామీ పత్రం
2.	స్వీపరు కం పారిశుధ్య నిర్వాహకులు	01		

గమనిక : ఈ గ్రామ పంచాయితీ నగదు నిల్వలను బట్టి జీతం చెల్లించబడును.

(సం॥) గుత్తికొండ రామారావు సర్పంచ్ గ్రా॥పం॥ చినకళ్లేపల్లి

(సం॥) అబ్దుల్ నయీమ్ కార్యదర్శి గ్రా॥పం॥ చినకళ్లేపల్లి

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, ఘంటశాల మండలం, లంకపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో 2025-26 సం॥నకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు కాంట్రాక్టు లేబరు పద్దతి పై (2) ఇద్దరు వ్యక్తులు సేవలు వినియోగించుకొనుటకు **ది. 24-03-2025 సోమవారం ఉదయం 11 గంటల వరకు** గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద సీల్డు టెండర్లు కార్యదర్శి వారి సమక్షంలో గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1 గంటకు హాజరైన టెండరు దార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును.

వ. నెం.	పని వివరములు	కావల సినవారి సంఖ్య	టెండరు కాలపరిమితి	ధరావత్తు లేక హామీ
1.	స్వీపరు కం పారిశుధ్య నిర్వాహకులు	01	1-4-2025 31-3-2026 వరకు	1000/- లేక హామీ పత్రం
2.	ఎలక్ట్రీషియన్	01		
3.	రక్షిత మంచి నీటిసరఫరా	01		

గమనిక : ఈ గ్రామ పంచాయితీ నగదు నిల్వలను బట్టి జీతం చెల్లించబడును.

(సం॥) డి. విజయలక్ష్మి సర్పంచ్ గ్రా॥పం॥ లంకపల్లి

(సం॥) కె. నాగ నాంచారమ్మ కార్యదర్శి గ్రా॥పం॥ లంకపల్లి

అడవి ఆవుల బారి నుంచి రైతులను రక్షిస్తాం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : పంటపొలాలను ధ్వసం చేస్తోన్న అడవి ఆవుల బారి నుంచి రైతులకు రక్షణ కల్పిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. చందర్లపాడు మండలం, వెలదీ గ్రామం సమీపంలో అడవి ఆవులవల్ల దెబ్బతిన్న పంటలను బుధవారం కలెక్టర్ డ్రోన్ కెమారాల సహాయంతో అడవి ఆవుల సంచార ప్రాంతాలను, పంట పొలాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృష్ణానది తీరప్రాంతంలోని లంక గ్రామాల్లోని అడవుల్లో అడవి జంతువులు సంచరిస్తూ రాత్రి సమయాల్లో సమీప ప్రాంతాల్లో రైతుల పంట పొలాలను, పండిన పంటలను ధ్వసం చేయటంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. దీంతో డ్రోన్ కెమారాలను ఏర్పాటుచేసి అడవి ఆవులు సంచరిస్తున్న ప్రదేశాలు, అవుల మందల జాడలను చిత్రీకరించి, నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అధికారులు డ్రోన్ కెమారాలతో చిత్రీకరించిన వాటిని పరిశీలించి వాటి నియంత్రణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పర్యటనలో ఆర్డీవో బాలకృష్ణ, డీఎఫ్వో సతీష్, తహసీల్దార్ పాల్, ఎన్ఎస్పీ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు ఛైర్మన్ వీరబాబు, రైతు సంఘా ప్రతినిదులు పాల్గొన్నారు.

రీసర్వేలో పారదర్శకతకు పెద్ద పీట : కలెక్టర్

జిల్లాలో సమగ్ర భూ సర్వేలో పారదర్శకతకు పెద్దపీట వేసి అత్యంత జవాదుదారీ తనంతో భూ లెక్కలను పక్కాగా తేల్చేందుకే రీ సర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. చంద్రర్లపాడు మండలం ఉస్లేపల్లి గ్రామ పరిదిలో జరుగుతున్న గ్రామ సరిహద్దుల నిర్ధారణ, రెండో దశ రీసర్వే డేటా సేకరణ కార్యకలాపాలను కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో రీసర్వే కార్యకలాపాలు ప్రస్తుతం చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలకృష్ణ, ఏడీ త్రివిక్రమరావు, రైతులు పాల్గొన్నారు.

చేనేతను నిర్వీర్యం చేస్తున్న కూటమి సర్కార్

విశాలాంధ్ర-పెడన : చేనేత కార్మికులను కూటమి సర్కార్ నిర్వీర్యం చేస్తుందని ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నాయకులు విమర్శించారు. ఈ మేరకు పట్టణంలోని గుంటు. నాగభూషణం ఇంటిదగ్గర వాసా గంగాధర అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గోరు రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో చేనేతలకు నిధులు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని చేనేతకు రాష్ట్ర బడ్జెట్లో 2000 కోట్ల రూపాయలు కేటాయించాలని అన్నారు. గత ప్రభుత్వం అందించినటువంటి నేతన్న నేస్తాన్ని పునరుద్ధరించి అర్హులైన చేనేత కార్మికులందరికీ నేతన్న నేస్తం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పంచల రామ నరసింహారావు, పొన్న సత్యనారాయణ, నందం చంద్రకళ, ఉట్ల. పేరయ్య లింగం పాల్గొన్నారు.

నందిగామలో చెత్త నిర్వహణపై అవగాహన

విశాలాంధ్ర-పెడన: పెడన మండలం నందిగామ లో ప్రజలకు చెత్త నిర్వహణపై అవగాహన కల్పించేందుకు అధికారులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులకు అవగాహన పత్రికలు అందజేయడంతో పాటు తడి, పొడి చెత్త కోసం ప్రత్యేక డబ్బాలను పంపిణీ చేశారు. అధికారుల బృందం ఇంటింటికి వెళ్లి ప్రజలకు చెత్త వర్గీకరణ అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు. చెత్తను తడి, పొడిగా వేరు చేసి పడేయడం ద్వారా పరిశుభ్రత పెరిగి, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, గ్రామ సర్పంచ్ బొడ్డు చినబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సర్పంచ్ కి సహకరించేందుకు సిద్ధమని అన్నారు.

మునగచర్లలో తాగునీటి సమస్య పరిష్కరించండి

విశాలాంధ్ర-నందిగామ:- దీర్ఘకాలికంగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న నందిగామ మండలం మునగచర్ల గ్రామస్తులకు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ భరోసాని ఇచ్చారు త్వరితగతిన మంచినీటి సమస్య పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు మండల పార్టీ అధ్యక్షులు వీరంకి వీరస్వామిన్ తెలిపారు నందిగామ నియోజకవర్గంలో కలెక్టర్ పర్యటన ఉందని తెలుసుకున్న గ్రామస్తులు గ్రామ సర్పంచ్ పంగులూరి వెంకటేశ్వర్లు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లూరు నాగేశ్వరరావు, అశోక్ తదితరులతో కలిసి చందర్లపాడు మండలం లో కలెక్టర్ ను కలిసి తమ గ్రామంలో దీర్ఘకాలంగా మంచినీటి సమస్య ఉందని విన్నవించుకున్నారు సమస్యను కులం కుశంగా ఉన్న కలెక్టర్ లక్ష్మి మంచినీటి సమస్యను పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధికి రూ.50వేలు విరాళం

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండల పరిధిలోని మేడూరు గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుని యలమంచిలి భ్రమరాంబ ముఖ్యమంత్రి సహాయ నిధి కి యాభైవేల రూపాయలు విరాళం గా పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార రాజా ద్వారా చెక్కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి పంపినట్లు దాత భ్రమరాంబ తెలిపారు.

రాజకీయ ప్రతినిధులతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నగరపాలక సంస్థ కమిషనర్, సెంట్రల్ నియోజకవర్గం ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ధ్యానచంద్ర బుధవారం ప్రధాన కార్యాలయంలోని తమ చాంబర్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల సంఖ్య 1200 దాటిన ప్రాంతాల్లో సమీపంలోని పోలింగ్ స్టేషనులకు మార్పులు చేయాలన్నారు. ఏఈఆర్వోలను, బిఎల్ఓ తో ఒక సమావేశం నిర్వహించి పోలింగ్ బూతులను బిఎల్ఓతో పరిశీలించి, వసతులన్నీ కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లకు దూరంగా ఉన్న పోలింగ్ కేంద్రాల నుండి, దగ్గరగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు మార్చాలని పొలిటికల్ పార్టీ ప్రతినిధులు కోరారు. నూతన ఓటర్లకు ఓటర్ ఐడి పోస్ట్ ద్వారా కానీ వారి బిఎల్ఓ ద్వారా కానీ పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని, ఏఈఆర్ఓలను ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నొక్వాల్, రాజకీయ ప్రతినిధులు ఎన్.నరసింహరావు(ఐఎన్సి), వీరభద్రరావు(సిపిఐ), వినోద్‌కుమార్ (బీఎస్పీ), తరుణ్(బిజెపి), సాంబశివరావు(టిడిపి), సుందర్‌పాల్(వైసీపీ) పరమేశ్వరరావు(ఏఏపీ), నగరపాలక సంస్థ సీపీ జివిజిఎస్వి.ప్రసాద్, జోనల్ కమిషనర్ ప్రభుదాస్, ఎస్ఈ సత్యకుమారి, తహసిల్దార్లు వెంకటరామయ్య, సూర్యారావు, డిప్యూటీ తహసిల్దార్ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

కూచిపూడి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన విశ్వనాథ్

విశాలాంధ్ర-కూచిపూడి : పామర్రు సర్కిల్ పరిధిలోనికూచిపూడి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా కారుపర్తి నాగ విశ్వనాథ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. 2020 సంవత్సర బ్యాచ్.కు సంబంధించిన విశ్వనాథ్ విజయవాడలోని భవానిపురం, సత్యనారాయణపురం, సైబర్ క్రైమ్ లో పనిచేస్తూ బదిలీపై కూచిపూడి వచ్చారు. గత ఏడాది ఆగస్టు 9వ తారీఖున కూచిపూడి ఎస్సైగా బాధ్యతలు చేపట్టినఎం సుబ్రహ్మణ్యం భీమవరం రైల్వే ఎస్సైగా బదిలీ అయి ఆదివారం రిలీవ్అయ్యారు. ఈయన ఇన్చార్జి ఎస్ఐ గా ఉన్న ఏఎస్ఐ టి సురేష్ కుమార్ నుంచి బాధ్యతలను తీసుకున్నారు.

మధ్యాహ్న భోజనం కార్మికుల మహాధర్నాలో పెడన యూనియన్

విశాలాంధ్ర-పెడన: ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ ధర్నా చౌక్‌లో మహా ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పాల్గొని, తమ డిమాండ్లను ప్రభుత్వానికి వినిపించారు. కార్మికులు దోపిడీతో కొనసాగుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని రక్షించాలని, వేతనాలను పెంచాలని, విద్యార్థులకు మెను చార్జీ పెంచాలని డిమాండ్ చేశారు. వేతనాల పెంపు లేని పరిస్థితిలో తమ జీవనం అసాధ్యం అవుతోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మహా ధర్నాలో పెడన మండలం నుంచి మిడ్ డే మీల్స్ యూనియన్ సభ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వారు తమ సంఘీభావాన్ని తెలియజేస్తూ, ఈ ఉద్యమంలో తాము అహర్నిశలు సహకరిస్తామని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని ఖండిస్తూ, తమ హక్కుల కోసం చివరి వరకు పోరాడతామని స్పష్టం చేశారు.నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ మహా ధర్నా ద్వారా తమ న్యాయమైన హక్కులను సాధించుకునే వరకు పోరాటం కొనసాగుతుందని కార్మికులు సంకల్పం వ్యక్తం చేశారు.

పరిటాలలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర- కంచికచర్ల: పరిటాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రైతులకు సబ్సిడీ లో అందుబాటులో ఉన్న కిసాన్ డ్రోన్లు మరియు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు గురించి వివరించడం జరిగింది. వ్యవసాయ శాఖ అధికా రులు, రైతుల తో కలిసి జొన్న పొలం సందర్శించడం జరిగిందీ. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికరి కె. విజయ్ కుమార్ మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు చంద్రశేఖర్ పాల్గొనడం జరిగింది.

పరీక్షా కేంద్రంలో స్క్వాడ్ తనిఖీలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న ఆరు కేంద్రాలలో కొన్ని కేంద్రాలను బుధవారం ఫ్లయింగ్.స్క్వాడ్ అధికారులు పరిశీలించారు. మండలంలోని కూచిపూడి, పెడసనగల్లు, మొవ్వ, కేంద్రాలలో అధిక సమయం గడిపి నిర్వాహకులకు పలు సూచనలు ఇచ్చారు. అలాగే కోసూరు కేంద్రాన్ని ఆఖరి నిమిషంలో తనిఖీలు చేశారు. మచిలీపట్నం డివిజన్ విద్యాశాఖ అధికారి బి.ఎస్.పి. శేఖర్ సింగ్, మండల విద్యాశాఖ అధికారిణి-2 కే శ్రీలక్ష్మి, పోలీసు అధికారి కలసి తనిఖీలు నిర్వహించారు. మండలంలో 6 కేంద్రాలలో533 మందికి 531 మంది పరీక్షలు రాశారు.

అంగన్వాడీ కేంద్రం పీడీ తనిఖీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం అయ్యంకి శివారు కారకంపాడు (అయ్యంకి-3) అంగన్వాడీ కేంద్రాన్ని స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి (పిడి) ఎం ఎన్ రాణి బుధవారం తనిఖీ చేశారు. ఆమె అవనిగడ్డ ప్రాంతానికి వెళ్తూ మార్గమధ్యంలో గల ఈ కేంద్రాన్ని పరిశీలిస్తూ ప్రీ స్కూల్ పిల్లల సంఖ్య -హాజరు, అంగన్వాడీ కి సంబంధించినయాప్ నిర్వహించే విధానం పై అంగన్వాడి కార్యకర్త బి విశాలాక్షిని ప్రశ్నించారు.

చేతిపంపులు సక్రమంగా పనిచేయాలి

విశాలాంధ్ర-నందిగామ : పట్టణంలో చేతిపంపు ల పనితీరు బాగాలేదని ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చిన తరుణంలో ఎమ్మెల్యే ఆదేశాలనుసారం చేతి బోరు పంపుల రిపేరు కార్యక్రమాన్ని దగ్గరుండి మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి బుధవారం చేయించారు. వేసవిని దృష్ట్యా చేతిపంపులకు మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రాటకొండ గిరిబాబు, మేడ విష్ణు, మున్సిపల్ అధికారులు సచివాలయ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశిత సమయానికే ఆహారం అందించాలి: కమిషనర్

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : అన్న క్యాంటీన్స్‌లో ప్రతిరోజు నిర్దేశిత సమయానికే ఆహారం అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గుంటూరు నగరం బస్టాండ్ దగ్గరలోని అన్న క్యాంటీన్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లను ప్రతిరోజు నిర్దేశిత సమయానికి ఆహారం అందించాలన్నారు. క్యాంటీన్లకు వస్తున్న పేదవారికి ఎవ్వరికీ ఆహారం అందలేదని ఫిర్యాదు రాకూడదని, అందుకు తగిన విధంగా ఆహారం సరఫరా జరిగేలా అక్షయపాత్ర సిబ్బంది చూడాలన్నారు. ప్రజలు క్యాంటీన్‌లో అందే ఆహారంపై తమ అభిప్రాయాలనుక్యూఆర్‌కోడ్ ద్వారా తెలియచేయవచ్చని చెప్పారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి డాక్టరేట్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని టెక్స్‌టైల్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ గోవర్ధనరావు చిలుకోటి అనే అధ్యాపకుడికి టెక్స్‌టైల్ టెక్నాలజీ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'క్యారక్టరైజేషన్ ఆఫ్ టైఫా అంగస్టిఫోలియా ఏ లీఫీ ఫైబర్స్ ఎక్స్‌ట్రాక్టెడ్ బై కెమికల్ ప్రాసెస్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్ ఇన్ టెక్నికల్ టెక్స్‌టైల్స్' అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని కెమికల్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.రమేష్ నాయుడు గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో భాగంగా 1 ఎస్‌సీఐ, 1 స్కోపస్ పేపర్ పబ్లిష్ చేశారని వెల్లడించారు. పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ గోవర్ధనరావు చిలుకోటిను వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, డీన్లు, అధిపతులు, సిబ్బంది అభినందించారు.

ఎంటీఎంసీలో స్వచ్ఛ-మంగళగిరి కార్యక్రమం

విశాలాంధ్ర - మంగళగిరి : స్వచ్ఛ-మంగళగిరి కార్యక్రమంలో భాగంగా బుధవారం మంగళగిరి పట్టణం 4వ వార్డులోని ఆంజ నేయ స్వామిగుడి, గవర్నమెంట్ స్కూలు, ఎస్టీ కాలనీ, ద్వారకా నగర్, జెండా చెట్టు సెంటర్, ఏరియాలో అధికారులు, కూటమి నాయకులు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టి, స్వచ్ఛ మంగళగిరి ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. వార్డులలో చెత్త తొలగించడంతో పాటు డ్రైనేజీలలో పూడిక తీశారు. రోడ్ల వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఎంటీఎంసీ కమిషనర్ ఎస్.అలీం బాషా మాట్లాడుతూ స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమంలో భాగంగా నగర పరిధిలో పరిశుభ్రతకు చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, అదనపు కమిషనర్ కె.శకుంతల, సెక్రటరీ ఎం.దివ్యకుమారి, అసిస్టెంట్ ఇంజనీరు కుమారి, అసిస్టెంట్ ఇంజనీర్ అనూష, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ సుస్మిత, శానిటరి ఇన్‌స్పెక్టర్ ఆర్.ఇందు, ప్రత్యేక పర్యావరణ కార్యదర్శి ఉదయ్ సింగ్, గోవాడ దుర్గారావు, నగరపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి మహిళా ఉద్యోగి మృతి

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ రాయబారం సుమలత 57 ఏబీఎన్ కాంపౌండ్ నందు ఆమె స్వగృహంలో అనారోగ్యంతో మృతి చెందారు. ఈమెకు ఇద్దరు ఆడపిల్లలు ప్రస్తుతం కొచ్చర్ల గవర్నమెంట్ హాస్పిటల్ పి.హెచ్.సి నందు ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్నారు. మరియు ఈమె వినుకొండ పట్టణంలోని ఇమ్మానుయేల్ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ స్త్రీల సమాజం ప్రెసిడెంట్ గా పదవి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం 6 గంటలకు మృతి చెందారు. ఆమె మృతి వార్త తెలుసుకున్న వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఫోను ద్వారా ఆమె కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. కొచ్చర్ల గవర్నమెంట్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ సిరివెన్నెల తోటి సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు.

ఉపాధి హామీ పథకం పనులు కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర - నరసరావుపేట : పలనాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు నగరికులు పర్యటనలో భాగంగా చల్లగుండ్ల వద్ద జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీల తో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద ఇస్తున్న కూలి నిధులు ఎంతవరకు సరిపోతు న్నాయా దానిపై ఉపయోగం ఉందా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా నీడ ఉందా, మంచినీటిని తెచ్చుకుంటున్నారా అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకం కింద పనులు ఉదయం 6 గంటల నుండి 11 గంటల లోపల పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎండ తీవ్రతను బట్టి అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫామ్ పాండ్స్ ఉన్న రైతులతో మాట్లాడుతూ జామ మొక్కలు ఎన్ని రోజులకు క్రాప్ వస్తుంది ఎక్కడినుంచి తెచ్చుకున్నారు, దీనిపై రైతులు స్పందిస్తూ జంగారెడ్డిగూడెం నుంచి తెచ్చుకొన్నామని, ఎన్నిక ప్రక్రియ తామే చూసుకున్నామని అవసరమైన పేమెంట్లు చేసేమని తెలిపారు. జాగ్రత్తగా చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ- శ్రమ కార్డ్స్ అందరికీ ఉన్నాయా? వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ సిద్ధలింగమూర్తి , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పార్కింగ్ స్థలంగా మారిన వినుకొండ ఆర్టీసీ బస్టాండ్

చోద్యం చూస్తున్న అధికారులు

విశాలాంధ్ర - వినుకొండ : వివిధ పనులపై ఆర్టీసీ బస్టాండ్‌కు వస్తున్న ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలను ఎక్కువసేపు అక్కడే ఉంచడంతో బస్టాండ్ అంతా వాహనాలతో మూసుకుపోతున్నది. దీంతో బస్సు డ్రైవర్లకు ముందుకు వెళ్లాలన్న, రివర్స్ చేసుకోవాలన్న పలు ఇబ్బందులు పడుతున్నారు. పొరపాటున ద్విచక్ర వాహనాలకు బస్సులు తగిలితే ఇక పంచాయతీలు పెట్టుకుంటున్నారు. ఇక బస్టాండ్ లోపల, బస్టాండ్ ముందు ఆర్టీసీ షాపులు అద్దెకు తీసుకున్న వారు తమ పరిధికి మించి షాపులు ముందు ఆక్రమించి బస్టాండ్ మూసుకుపోయే విధంగా వ్యవహరిస్తున్నారు. ఇక ఆర్టీసీ అధికారి ఒకరు సెలవులో ఉండగా ఇన్చార్జిగా ఉన్న ఇతర డిపో అధికారి చుట్టపు చూపుగా వచ్చి పోతుంటారు. ఇక స్థానిక అధికారులు విధులకు హాజరయ్యి పూర్తిస్థాయిలో బస్టాండ్ పై అజమాయిషీ చూపకపోవటంతో బస్టాండ్ గందరగోళంగా మారుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని.. ప్రతిరోజు ఇతర డిపోల నుండి వందలాది బస్సులు వచ్చి వెళుతుంటాయి అన్న విషయాన్ని గుర్తించి స్థానిక అధికారులకు పలు సూచనలు చేసి ద్విచక్ర వాహనాలను బస్టాండ్ లో పెట్టకుండా సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

గుంటూరు ఆర్వోబీలకు ప్రత్యేక రైల్వే ప్రాజక్టు హోదా

- భూసేకరణకు మార్గం సుగుమం
- కేంద్రం గెజిట్ విడుదల

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: రైల్వే ప్రాజెక్టుల్లో భాగంగా గుంటూరు నగరానికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇన్నర్ రింగ్ రోడ్డు, పెదపలకలూరు-పేరేచర్ల ఆర్వోబీలను ప్రత్యేక రైల్వే ప్రాజెక్టుగా గుర్తింపునిస్తూ కేంద్ర గృహ మరియు పట్టణాభివృద్ధి శాఖ గెజిట్ నోటిఫికేషన్ ను బుధవారం విడుదల చేసింది. ఎల్‌సీ నెంబర్ 3 గుంటూరు-కృష్ణా కెనాల్ గుంటూరు-నంబూరు స్టేషన్ల మధ్య నాలుగు లైన్ల ఆర్వోబీ నిర్మాణాన్ని, అలాగే ఎల్‌సీ నెంబర్ 6 గుంటూరు-నడికుడి, నల్లపాడు-బండారుపల్లి స్టేషన్ల రెండు లైన్ల ఆర్వోబీ నిర్మాణాన్ని అధికారికంగా ప్రత్యేక రైల్వే ప్రాజెక్టుగా గుర్తించినట్లుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేసింది. 1989 రైల్వే చట్టంలోని సెక్షన్-2 క్లాజు(37-ఏ) ప్రకారం ఈ నోటిఫికేషన్ విడుదల చేసిన నాటి నుంచి అమలులోకి వచ్చేలా ప్రజా ప్రయోజనార్థం జాతీయ మౌలిక సదుపాయాలను అందించేందుకు గుంటూరు జిల్లాలో భూ సేకరణ జరిపేందుకు ఈ ప్రత్యేక రైల్వే ప్రాజెక్టు ఉపకరిస్తుంది.

సాధారణంగా ఆయా ఆర్వోబీలకు సంబంధించిన భూసేకరణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాల చేతికి కేంద్రం అప్పగిస్తుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న పలు సంబంధిత శాఖలకు నివేదికలను పంపి, పూర్తి అనుమతులు పొందిన అనంతరం జిల్లా కలెక్టర్ ద్వారా రి పోర్టును కేంద్ర ప్రభుత్వానికి పంపాల్సి ఉంటుంది. ఆ తర్వాత కేంద్రం నుంచి అనుమతులు పొందాలి. ఈ పూర్తి ప్రక్రియకు సుమారు 5-6 నెలల సమయం పడుతుంది. ఈ పరిస్థితిని గమనించిన గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో పలుమార్లు సంప్రదించి, భూ సేకరణ కోసం జరిగే ప్రక్రియలో అత్యంత విలువైన 5-6 నెలల సమయం వృథా అవుతుందని, ఆ కాలయాపనను తగ్గించేందుకు సహకరించాలని విన్నవించారు. స్పందించిన కేంద్ర రైల్వే మంత్రి ఆ రెండు ప్రాజెక్టులను ప్రత్యేక రైల్వే ప్రాజెక్టులుగా గుర్తింపునిస్తూ గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు.

ఈకేవైసి తప్పనిసరి : తహశీల్దార్

విశాలాంధ్ర - దుర్గి : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో బియ్యపు కార్డు కలిగి ఉన్న కార్డుదారులు ప్రతిఒక్కరు కార్డులో ఉన్న కుటుంబ సభ్యులు అందరూ ఈకేవైసి నమోదు చేయించుకోవాల్సిన అవసరం ఉందని తహశీల్దార్ ఐ.ఫణీంద్ర కుమార్ అన్నారు. ఇప్పటి వరకు మండల పరిధిలో ఈకేవైసి నమోదు కానీ 6695 మంది జాబితాను సంబంధిత చౌక ధరల దుకాణం డీలర్లకు,వీఆర్వోలకు అందజేశారు. ఈకేవైసి నమోదు చేయించుకొని వారు త్వరితగతిన సంబంధిత డీలరు లేదా వీఆర్వో వద్ద నమోదు చేయించుకోనవలసినదిగా కోరారు

శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - చిలకలూరిపేట : చిలకలూరిపేట మండల పరిధిలో శనగల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. రబీ 2024-25 సంవత్సరంలో శనగ పంట వేసిన రైతులను ఈ పంట ద్వారా నమోదు చేస్తారని కొనుగోలు కేంద్రాల ద్వారా శనగ అమ్ముకోదలచిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి టి శ్రీలత రైతులకు తెలిపారు.శనగ మద్దతు ధర రూ 5,650 తో మార్కెఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు జరుగుతుందని తెలిపారు. అలాగే కందులను కూడా రూ 7,550 తో కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - నూజెండ్ల : మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం చలివేంద్రంను ఏర్పాటు చేశామని ఎంపీపీ మేడమ్ జయరామి రెడ్డి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి అన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందున కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బంది పడకూడదని చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎండలో ఎక్కువగా ఉన్నందున చిన్నారులు వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు జడ్డా సుబ్బులు రామయ్య, మాజీ జెడ్పీటీసీ సభ్యులు ముండ్రు సుబ్బారావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గేట్‌లో భాష్యం పూర్వ విద్యార్థికి ఆలిండియా 25వ ర్యాంక్

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ (గేట్) - 2025 బుధవారం విడుదల చేసిన పరీక్షా ఫలితాలలో భాష్యం పూర్వ విద్యార్థి ఘంటా హేమంత్ జాతీయ స్థాయిలో ఆలిండియా 25వ ర్యాంకును కైవసం చేసుకుని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ తెలియజేశారు. ఫిబ్రవరిలో ఐఐటి రూర్కీ ద్వారా నిర్వహించిన గేట్ పరీక్షలో భాష్యం పూర్వ విద్యార్థి జాతీయ స్థాయిలో ఆలిండియా 25వ ర్యాంకు సాధించటం ఎంతో గర్వకారణమన్నారు. ఈ విజయాన్ని సాధించిన హేమంత్‌ను, వారి తల్లిదండ్రులను ఛైర్మన్ రామకృష్ణ, వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంత రావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్ అభినందించారు.

కలెక్టరేట్‌లో చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చలివేంద్రంను బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ సం యుక్త కలెక్టర్ ఏ.భార్గవ తేజతో కలసి ప్రారంభించారు. ఈకార్యక్రమం లో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్‌కే ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, కలెక్టరేట్ కార్యాలయం అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రేపు వినుకొండలో జాబ్‌మేళా

విశాలాంధ్ర - నరసరావుపేట : పల్నాడు జిల్లా వినుకొండలోని జీకే గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 21వతేదీన జాబ్ డ్రైవ్‌ను నిర్వహిసు ్తన్నట్లు పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ తమ్మాజి రావు తెలిపారు. ఉదయం 9:00 నుండి సాయంత్రం 04:00 వరకు ఇంటర్వ్యూలు జరుగుతా యని, ఈ జాబ్ డ్రైవ్ ను వినుకొండ నియోజకవర్గ పరిసర ప్రాంత యువతి యువకులు అందరూ ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాకు సుమారు 4 కంపెనీలు పాల్గొంటున్నట్లు వెల్లడించారు. హ్యాపీ మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫాక్స్ కాన్, కేవల్ టెక్నికల్ సొల్యూషన్ , ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ వంటి పలు రకాల కంపెనీలు హాజరవుతున్నట్లు వెల్లడించారు. జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు 15,000 - 25,000 రూపాయల వరకు ఉండవచ్చని తెలి పారు. ఈ జాబ్ డ్రైవ్‌కు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొ మా, ఫార్మసి, పి.జి విభాగముల వరకు చదువుకున్నటు వంటి 18-38 సంల వయసు గల నిరుద్యోగ యువతి యువకులు వారి బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు, పాస్ పోర్ట్ ఫోటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో ప్రవేశాల కోసం దరఖాస్తులు

విశాలాంధ్ర-దుర్గి: 2025-2026 విద్యా సంవత్సరానికి గాను మండల కేంద్రమైన దుర్గిలోని కస్తూర్బా గాంధీ గిరిజన బాలికావిద్యాలయం(కెజిబివి)లో న్యూ అడ్మిషన్స్ 6,11 తర గతుల్లో ప్రవేశం కోసం, 7,8,9, 10,12 తరగ తుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుం చి ఆన్ లైన్ దరఖాస్తులు స్వీక రిస్తున్నట్లు దుర్గి కెజిబివి ప్రి న్సి పాల్ ఆకుల ఆశాజ్యోతి బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్ లైన్ దరఖాస్తులు మార్చి 22 నుంచి ఏప్రిల్11 వరకు అందుబాటులో ఉంటాయన్నారు. అనాధలు, బడి బయటి పి ల్లలు, డ్రాపవుట్స్(బడి మా నే సిన వారు) ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ, బిపిఎల్ కు చెందిన బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఆన్ లైన్ ద్వారా వచ్చి న దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కోసం ప రిగణింప బడతాయని పేర్కొ న్నారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుం దన్నారు. సంబం దిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో చూడవచ్చన్నారు.

2వ వార్డులో 'స్వచ్ఛ-మంగళగిరి'

విశాలాంధ్ర - తాడేపల్లి : స్వచ్ఛ-మంగళగిరి కార్యక్రమం లో భాగంగా బుధవారం తాడేపల్లి పట్టణం 2వ వార్డులోని డీమార్ట్ ఏరి యాలో అధికారులు, కూ టమి నాయకులు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టారు. స్వచ్ఛ మంగళగిరి ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవ గాహన కల్పించారు. వార్డులో చెత్త తొలగించడంతో పాటు డ్రైనేజీలలో పూడిక తీశారు. ఈ సందర్భంగా ఎంటీఎంసీ కమిషనర్ ఎస్.అలీం బాషా మాట్లాడుతూ స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమంలో భాగంగా నగర పరిధిలో పరిశుభ్రతకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూ టీ కమిషనర్ శ్రీకాంత్, అదనపు కమిషనర్ కె.శకుంతల, సెక్రెటరీ ఎం.దివ్య కుమారి, అసిస్టెంట్ ఇంజనీర్ కుమారి, అసిస్టెంట్ ఇంజినీర్ అనూష, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ సుస్మిత, శానిటరి ఇన్‌స్పెక్టర్ ఆర్. ఇందు, ప్రత్యేక పర్యావరణ కార్యదర్శి ఉదయ్ సింగ్, నియోజకవర్గ పరిశీల కులు ముమ్మిడి సత్యనారాయణ, తాడేపల్లి టౌన్ పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, మున గాల నాగేశ్వరరావు, గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్, దారా దాసు, తిరుమ లశెట్టి మురళీకృష్ణ, ఓలేటి రాము, వాకా మాధవరావు, భోగి కోటేశ్వరరావు, నల్లగొర్ల శివరామకృష్ణ, బాపనపల్లి వాసు, గోసాల రాఘవ, పేరం ఏడుకొం డలు, పిల్లెల్ల నాగరాజు, సారమేకల గంగాధర రావు, పిల్లెల్ల గంగాధర్ రావు, తుళ్లూరు శివశంకర్, తాడిబోయిన భాస్కర్, కొయ్యగూర మల్లేశ్వరరావు, కాటా బత్తుల నిర్మల, ఆడపా నరేష్, అన్నెం కుసుమ, గాజుల కృష్ణ, పత్రిపల్లి కృష్ణ వేణి, బొర్ర క్రిష్ణ వందన, శివ రాజేష్ రెడ్డి, బెజ్జం రామకృష్ణ, ఇట్టా పెంచలయ్య, ఇట్టా భాస్కర్, దొంతి రెడ్డి సాంబిరెడ్డి, పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో మిర్చియార్డులో తీవ్ర అవినీతి

ఎమ్మెల్యే నసీర్

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: గుంటూరు మిర్చి యార్డులో గత వైసీపీ ప్రభుత్వం రైతులకు చేసిన అన్యాయంపై అసెంబ్లీలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ తప్పు బట్టారు. బుధ వారం గుంటూరు మిర్చి యార్డులో రైతుల స్థితిగతులపై ప్రసంగించారు. గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి పాలకులు, అధికారులు కలిసి మిర్చియార్డులో తీవ్ర అవినీతికి పాల్పడ్డారని, ఇప్పటికే రూ. 347 కోట్ల అవినీతిపై విచారణ చేపట్టామని వెల్లడించారు. మార్కెట్ యార్డులో అగ్ని ప్రమాదం సంభవిం చినప్పుడు వచ్చిన ఎక్స్ గ్రేషియాలోనూ దోచుకున్నారని వివరించారు. ఈనాం విధానాన్ని పక్కనపెట్టి రూ. 160 కోట్లు రావాల్సిన సెస్ ను రూ. 80 కోట్లకు చూపించారని తెలిపారు. వైసీపీ వాళ్ల బంధు వులు, మిత్రులకు 287 లైసెన్సులను అక్రమంగా కట్టబెట్టారని, ఇందులోనూ దోపిడీ జరిగిందని తెలి పారు. ఎలక్ట్రానిక్ కాటాల్లోనూ తేడాలు ఉన్నాయని, కమిషన్ తీసుకున్న ఏజెంట్లు ఐపీలు పెట్టి రైతులను ముంచారని సభాపతి దృష్టికి తీసుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మిర్చి యార్డులో అవినీతిపై విచారణ చేపట్టారని, మిర్చి రైతులకు అండగా నిలిచేందుకు అనేక చర్యలు తీసుకున్నారని వివరించారు.

వైఎస్సార్ కడప జిల్లాగా మార్చడం హర్షణీయం: లక్ష్మణరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైఎస్సార్ జిల్లాను వైఎస్సార్ కడప జిల్లాగా పేరు మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మంత్రి మండలిలో నిర్ణయం తీసుకోవడం హర్షణీయం, అభినందనీయమని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసి కడప జిల్లా అభివృద్ధికి కృషి చేసిన డాక్టర్ వైఎస్సార్ రాజశేఖర్ రెడ్డి పేరును 2010 జూలై 8న కడప జిల్లాకు వైఎస్సార్ జిల్లాగా మారుస్తూ నిర్ణయించారన్నారు. తిరుమలకు తొలి గడప దేవుని కడపగా ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మకమైన కడప పేరును పూర్తిగా తొలగిస్తూ వైఎస్సార్ జిల్లాగా మార్చడం పట్ల గతంలోనే అనేక పౌర సంస్థలు విమర్శించాయని, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల పేర్లు మాదిరిగా చారిత్రక ప్రదేశం కడప పేరును కొనసాగిస్తూ వైఎస్సార్ కడప జిల్లాగా మార్చడాన్ని జనచైతన్య వేదిక స్వాగతిస్తుందని తెలిపారు. కొత్త జిల్లాలు, కొత్త ప్రాజెక్టులు, కొత్త పథకాలకు అమరులైన త్యాగ పురుషుల పేర్లు పెట్టాలి గానీ, జీవించి ఉన్న వారి పేర్లు పెట్టరాదని జనచైతన్య వేదిక భావిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో లాగా జగన్, వైఎస్సార్, ఎన్టీఆర్, చంద్రన్న లాంటి పేర్లు పదేపదే పెట్టరాదని, బతికి ఉన్న వారి పేర్లు ఏ మాత్రం పెట్టరాదని వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి హితవుపలికారు.

106వ రోజుకు చేరిన దీక్షలు

విశాలాంధ్ర-తాడేపల్లి : కోర్టు తీర్పుల ప్రకారం తమకు న్యాయంగా రావాల్సిన బకాయిల కోసం ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు బుధవారం నాటికి 106వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కొర్రపాటి ఆదినారాయణ ప్రారంభించారు. దీక్షల్లో ఎం.శారద, డి.రమణ, వేముల లక్ష్మి, నవనీతం, ఎస్కే ఇమాంబి కూర్చున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏసీసీ కార్మికుల సమస్య పరిష్కారం పట్ల నిర్లక్ష్యం తగదని చెప్పారు. అటు యాజమాన్యం ఇటు కార్మికులకు ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బి.సూర్య ప్రకాశరావు, షేక్. సుభాని, ఎం.గురవయ్య, రమాదేవి, దుర్గ భవాని, లక్ష్మి, శివమ్మ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుప్తా డిగ్రీ కళాశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర - తెనాలి : గుప్తా డిగ్రీ కళాశాల వార్షికోత్సవం బుధవారం గుప్తా డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెనాలి మండల రెవెన్యూ అధికారి కె.వి. గోపాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువు లోనూ, క్రీడలలోను, ప్రశంసించ దగిన స్థాయిలో ముందుకు వెళుతున్నారని, నేటి పోటీ ప్రపంచంలో మెరుగైన ఉద్యోగాలు సాధిం చాలని వైవిధ్య భరిత మైన నైపుణ్యాలను నేర్చుకోవా లని విద్యార్థులకు సూచిం చారు. మరో ముఖ్య అతిథిగా తెనాలి నెహ్రూనికేతన్ జూనియర్ కళాశాల డైరెక్టర్ డి.మురళీకాంత్ మాట్లాడుతూ విద్యార్థి దశ లోనే భవిష్యత్తు ప్రణాళి కను రూపొందించుకోవా లని అప్పుడే అనుకున్నది సాధించగలుగుతారని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ గోగినేని విజయకృష్ణ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు చదువ తోపాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ క్రీడలలో తర్ఫీదునిస్తూ ముందుకు నడిపిస్తున్నామన్నారు. తల్లిదండ్రుల ఆలోచనలకు అనుగుణంగా నడుచుకోవాలని విద్యార్థులను కోరారు. నాగార్జున యూనివర్సిటీ మొదటి సెమిస్టర్, మూడవ సెమిస్టర్, ఐదవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులతో కలిపి శాలువాలతో సత్కరించారు. ఇటీవల నాగార్జున యూనివర్సిటీలో జరిగిన హ్యాండ్‌బాల్ పురుషుల పోటీలలో మొదటి స్థానం సాధించిన కళాశాల 11 మంది విద్యార్థులను ఎంఆర్‌ఓ గోపాకృష్ణ, మురళీకాంత్‌లతో ప్రిన్సిపాల్ విజయకృష్ణ సన్మానించారు. వ్యాసరచన, క్విజ్, డిబేట్‌లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు మెమోంటోలను బహూకరించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో మేనేజర్ డి.శ్రీనివాస్, అధ్యాపకులు ఎం.దశరధరామిరెడ్డి, కె.వి.రవి కుమార్, ఎస్.కె.రఫీ, సునీత, కళావతి, నాగరాజు, బాలగోపాల్, పి.జి. కళాశాల ప్రిన్సిపాల్ నరేష్, బి.ఈ.డి. ప్రిన్సిపాల్ ఆశియా, ఫార్మసీ ప్రిన్సిపాల్ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై

- ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ సహాయంతో ప్రత్యేక నిఘా

విశాలాంధ్ర-మంగళగిరి : అధిక రద్దీ ఉన్న ప్రదేశాలలో ప్రజల వద్ద నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు బుధవారం మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామ పరిధిలో గల నేషనల్ హైవే పక్కన గల బస్ స్టేషన్ల వద్ద మరియు ఆత్మకూరు జంక్షన్‌లో వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండుటకు గానూ, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలో భాగంగా డ్రోన్ సహాయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై వెంకట్ తెలిపారు. ఈ నేపధ్యంలో మండల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట హెచ్చరించారు.

జిల్లా వైద్యాధికారిని సత్కరించిన ఏఎన్ఎం సంఘ నాయకులు

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : గ్రేడ్-3 ఏఎన్ఎంలకు పదోన్నతులను కల్పించినందుకు ఏపీ ఎన్జీఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, ఏఎన్ఎం సంఘ నాయకులు శ్రీవాణి, అరుణ, పదోన్నతి పొందిన ఇతర ఏఎన్ఎంలతో కలిసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ)డాక్టర్ కె.విజయలక్ష్మిని బుధవారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. డిఎంహెచ్ఓను సత్కరించిన వారిలో జిల్లా సంయుక్త కార్యదర్శి సుకుమార్, నగర అధ్యక్షులు ఎస్వీఎస్ సూరి, అమరావతి తాలూకా అధ్యక్షులు నాగేశ్వరావు, కార్యదర్శి ప్రత్తిపాడు తాలూకా అధ్యక్షులు సీహెచ్.అనిల్, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా 'పది' పరీక్షలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా ఈ నెల 19వ తేదిన జరిగిన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక ఒక ప్రకటనలో తెలిపారు. పది పరీక్షలు 150 కేంద్రాలలో, అపోస్(ఎస్ఎస్‌సీ) పరీక్షలు 21 కేంద్రాలలో జరిగినట్లు వెల్లడించారు. రాష్ట్ర పరిశీలకులు పి.పార్వతి 5 పరీక్షా కేంద్రాలను, డీఈఓ 7 పరీక్షా కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు 60 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్లు ఆమె తెలిపారు.

అండర్ బ్రిడ్జి నిర్మాణం తర్వాతే ఆర్వోబీ నిర్మాణం జరగాలి

– వివిధ ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార వర్గాలు డిమాండు

విశాలాంధ్ర- గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించతలపెట్టిన శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణంలో ముందుగా రోడ్ అండర్ బ్రిడ్జి నిర్మించి తర్వాత మాత్రమే రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వివిధ ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార వర్గాలు ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. స్థానిక అరండల్‌పేటలోని ఓ హోటల్‌లో బుధవారం జరిగిన అఖిలపక్ష సమావేశంలో ప్రముఖ ఆర్కిటెక్చర్ ఇంజనీర్ కేఎస్ఆర్ కుటుంబరావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన నవ్యాంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో 10 సంవత్సరాల క్రితం అప్పటి ఆర్ అండ్ బీ మంత్రి అయ్యన్నపాత్రుడు రూ.150 కోట్లతో బ్రిడ్జి కడతామని చెప్పారన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.98 కోట్లతోనే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి పూనుకోవడం ద్వారా భవిష్యత్తు అవసరాలకు సరిపోదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి, గుంటూరు ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో రోడ్ అండర్ బ్రిడ్జి నిర్మాణం చేసి తర్వాత మాత్రమే ఆర్వోబీ నిర్మాణం చేయాలని అధికారులకు చెప్పారన్నారు. మొదట్లో చూపించిన ప్రపోజల్ డీపీఆర్‌కు ఇప్పుడు ఆమోదించిన డీపీఆర్‌కు చాలా తేడా ఉందని అన్నారు. ఇప్పుడు ఆమోదించిన డీపీఆర్ భవిష్యత్తు అవసరాలకు ఏమాత్రం ఉపయోగపడని విధంగా ఉందన్నారు. నందివెలుగు ఓవర్ బ్రిడ్జిలా కాకుండా గుత్తేదారులతో కాలయాపన అవకాశం లేని ఒప్పందాలు మాత్రమే కుదుర్చుకుని నిర్మాణం జరగాలని అప్పుడు మాత్రమే ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఏల్చూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శంకర్ విలాస్ బ్రిడ్జి వల్ల వ్యాపారులకు నష్టంతోపాటు అరండల్‌పేట, బ్రాడీపేట మధ్య అనుసంధానం దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ యలమంచిలి శివాజీ మాట్లాడుతూ కేంద్ర మంత్రి తనకున్న పరపతి ఉపయోగించి మరొక రూ.30 నుంచి రూ. 40 కోట్లు కేటాయించుకుని హిందూ కళాశాల కూడలి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరారు. జన చైతన్య వేదిక అధ్యక్షులు వి.లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో ప్రజల్లో అపోహలను తొలగించేందుకు కేంద్రమంత్రి, నగర ప్రజాప్రతినిధులు, అధికారులతో స్థానిక విజ్ఞాన మందిరంలో చాంబర్ ఆఫ్ కామర్స్, స్వచ్ఛంద సంస్థలతో మరొక సమావేశం జరిగేలా చొరవ చూపాలని కోరారు.

CHANGE OF NAME

I, **KUNEHAKARA SUJATHA** (Old Name), W/o. **Sathuluri Srinivasa Rao**, Resident of Flat No.304, NTR Towers, Ramalingeswar Nagar, Near Ayappa Temple, Nandigama, NTR District, Andhra Pradesh - 521185. I have changed my name as **SATHULURI SUJATHA SRINIVAS** (New Name) W/o. **Sathuluri Srinivasa Rao**. Hereafter my name is known as **SATHULURI SUJATHA SRINIVAS** (New Name) W/o. **Sathuluri Srinivasa Rao**.

CHANGE OF NAME

I, **Penumolu Rutamma** (Old Name), W/o. Penumolu Sreedhar, R/O- D.No:26-19, Cheruvulopalem, Pathareddipalem, Chebrolu Mandalam, Guntur District- 522212, India. I Changed my name to **Penumolu Ruthamma** (New Name) Hence forth I will be known as **PENUMOLU RUTHAMMA**

మహారాజశ్రీ గుంటూరు 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

యం.వి.ఓ.పి.నెం. 1395/2023

బిట్వీన్:

షేక్ నాగూర్ బీ ..... పిటీషనరు

మరియు

షేక్ నజీర్ వగైరా ..... రెస్పాండెంట్లు

టు, ఆర్-1: షేక్ నజీర్, తండ్రి సుభాని, నివాసం: డోర్.నెం. 1740, డ్రైవరు కాలనీ, కృష్ణనగర్, నులకపేట, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా (బజాజ్ ఆటో, ఓనర్ కమ్ డ్రైవరు, నెం AP 39 UP 0120)

పై నెంబరు O.P.ని పిటీషనరు యాక్సిడెంటుకు నష్టపరిహారము కోరుచూ దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో **1వ రెస్పాండెంటు** అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు **ది:03-04-2025** కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉ.గం. 10-30** ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది : **03-04-2025**

సానికొమ్ము సుబ్బారెడ్డి
పిటీషనర్లు తరపు అడ్వకేట్, గుంటూరు

మోహన్‌బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : ప్రముఖ సినీనటుడు మంచు మోహన్ బాబు సినీ రంగ ప్రవేశం చేసి 50వ సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా.. పుట్టినరోజు సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాడిశెట్టి వెంకటరావు, ఇవివి యువ కళావాహిని మాజీ అధ్యక్షులు వెచ్చా కృష్ణమూర్తిలు మోహన్‌బాబును కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను మోహన్‌బాబు కట్ చేశారు. అనంతరం మోహన్‌బాబు మాట్లాడుతూ ఇవివి యువ కళావాహిని చేపడుతున్న పలు సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరరావు, సినీ, రాజకీయ ప్రముఖులు ఉన్నారు.

వ్యోమగాములు, సునీత విలియమ్స్, విల్ మోర్ భూమిపైకి రావడంపై హర్షం

విశాలాంధ్ర - తెనాలి : భారతీయ సంతతికి చెందిన సునీత విలియమ్స్ అంతరిక్షం నుండి భూమి పైకి వచ్చిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని తెనాలి బుర్రిపాలెంరోడ్డులోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో అభినంద కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా సుంకర గోవర్ధనరావు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచానికి అంతరిక్ష రహస్యాలను అందించడానికి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సునీత విలియమ్స్, విల్‌మోర్‌లు అంతరిక్షానికి వెళ్ళడం జరిగిందని తెలిపారు. అయితే సాంకేతిక సమస్యల వల్ల 286 రోజులు వారు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉండాల్సి వచ్చిందని, ఎట్టకేలకు ఇరువురు శాస్త్రవేత్తలు భూమి పైకి రావడం శుభ పరిణామమన్నారు. కళాశాల అధ్యక్షులు బొల్లిముంత అమరేశ్వరరావు మాట్లాడుతూ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఏకబిగిన అత్యధిక సమయం ఉన్న తొలి మహిళగా రికార్డును సృష్టించిన ఘనత సునీత విలియమ్స్‌కు దక్కిందన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరుజిల్లా,ఫిరంగిపురం(మం), గుండాలపాడు గ్రామ కాపురస్తులు అయిన మొహమ్మద్ ఖాసిం షేక్,S/o.బికారి సాహెబ్ అను నేను తెలియజేయునది ఏమనగా, ది.07-03-2025న గుండాలపాడు గ్రామంలోని నాస్వగృహం నుండి ఫిరంగిపురం గ్రామంనకు ఆటోలో ప్రయాణిస్తుండగా, మార్గమధ్యలో నా ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయినది. సదరు భారత దేశ ప్రభుత్వం జారీచేసిన పాస్‌పోర్ట్ నెంబరు:**K8259937**, జారీ చేసిన **తేదీ:13-03-2013**, ఎక్స్‌పైయిరి తేది:12-03-2023గా నమోదు అయిన పాస్‌పోర్ట్ పోయినది. నేను ఎంత వెతికినా దొరకలేదు. యీ పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికినయెడల పైన తెలిపిన చిరునామాలో తెలియజేయగలరు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరుసిటీ, 6/10 బ్రాడీపేట, స్వర్ణ అర్కేడ్, ఫ్లాట్ నెం.404 కాపురస్తులు శ్రీరాం మల్లిఖార్జునరావుగారి కుమారుడు ఆకాష్ గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి గుంటూరుజిల్లా, పెదకాకాని(మం), తక్కెళ్ళపాడు గ్రామ కాపురస్తులు 1)మల్లెంపాటి గోపయ్యగారి భార్య మల్లెంపాటి రాధ, 2) అమిరినేని సాంబశివరావుగారి భార్య అమిరినేని రమాదేవి గార్లకు సర్వసంపూర్ణ హక్కు భుక్తములు కలిగి అనుభవించుచున్న ఆస్తిని వారిరువురు విక్రయించుటకు బహిరంగపరచగా నాక్లయింటు కొనుగోలు చేయుటకు సిద్ధపడియున్నారు. కావున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన ఆక్షేపణలు, తనఖాలు, కోర్టుజప్తులు, ఇతర అగ్రిమెంట్లు వగైరాలు ఉన్నయెడల ఈ ప్రకటన తేది నుండి 7రోజుల లోగా ఈక్రింది చిరునామాకు వ్రాతపూర్వకమైన ఆధారాలతో లిఖితపూర్వకముగా తెలియజేయగలరు. గడువులోగా షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి క్లయిములు రానియెడల నిష్పేచి ఆస్తిగా భావించి నాక్లయింటు సదరు మల్లెంపాటి రాధ మరియు అమిరినేని రమాదేవి గార్ల వద్ద నుండి సక్రమమైన విక్రయ దస్తావేజును పొందగలరని తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్తిని గాని, నాక్లయింటు హక్కులను గాని బైండుచేయజాలవు.

షెడ్యూలు:గుంటూరు డి॥, పెదకాకాని సబ్.డి॥ యిలాకా తక్కెళ్ళపాడు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన తక్కెళ్ళపాడు గ్రామ డి.నెం.208-2బి-1రు దాఖలా య.0-20 సెంట్ల శేరి మాగాణి భూమికి **హద్దులు.తూర్పు:** షేక్ బిబిజాన్ గారి భూమి హద్దు, **దక్షిణం :** సిబార్ ఎడ్యుకేషనల్ వారి భూమి హద్దు, **పడమర :** మేదరమెట్ల పుల్లయ్య గారి భూమి హద్దు, **ఉత్తరం :** పి.డబ్ల్యు.డి. కాలువ హద్దు.

ఆత్మకూరి ప్రదీప్ కుమార్, అడ్వకేట్,
డోర్.నెం. 25-18-78/2బి, 2వ లైను పార్వతీపురం,
శివాలయం వెనుక, గుంటూరు-522004

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM

EA 1189/2024 In
EP No: 241/2023 In os 173/2015

Between:

Nadurumati Seshamma, w/o, Venkata Subrahmanya Sarma, Hindu, Female, 80 years, properties, D.No.1-12, Ardavaram, Ganapa varam Mandal, W.G.Dt.

..........Plaintiff

and

1. Kalanadabatta Jaganadha sastry, s/o suryanarayana sastry, hindu, Male, 55 years, advocate, Flat No.23, D.No.8-30, near viceroy public school sai nagar, shiridi colony, Thotapalem, Vizianagaram.
2. Gunturi Vinodha, w./o, Late krishnarao, Hindu, Female, 42 years, properties, D.No.4-4-137, Viswambara Apartment, 6/1, Chandramouli Nagar, Guntur-7
3. Gunturi lavanya, D/o krishnarao, Hindu, Female, 18 years, student, D.no 4-4-137, Viswambara Apart ment, 6/1 Chandramouli nagar, guntur-7
4. Gunturi sowjanya, D/o krishnarao, Hindu, Female, 16 years, student, D. no.4-4-137, Viswambara apartment, 6/1 Chandramouli nagar, guntur-7
5. Gunturi venkatesh, s/o Krishnarao, Hindu Male, 13 years, student, d.no.4-4-137, Viswambara Apartment 6/1, Chandramouli nagar, guntur-7
6. Gunturi Lakshmamma w/o Venkateswarlu, Hindu, Female, 75 years, properties, Dirisavancha village, kangiri mandal, prakasam district.

నోటీసు ......Defendants

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు పై దావాలో గల E.Pలో ఆరుగురు జె.డి.ఆర్‌లు కలరు. అందులో జెడిఆర్ 1. (Died), జెడిఆర్ 6 (ex party), జెడిఆర్ 2, 3 (filed vakalat). కావున సదరుపై దావాలో మిగిలిన జెడిఆర్ 4, 5లకు పై దావా తేదీ 28/03/2025న మీ హాజరు నిమిత్తం శ్రీవారి కోర్టులో ఉన్నందున తమరు కుద్దున గాని ఏజెంట్ ద్వారా గాని వకీల్ ద్వారా గాని ఆరోజు ఉదయం 10:30 గంటలకు హాజరు కావలసి ఉన్నది. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఆర్డర్ ప్రకారము)

కె.శ్రీనివాసరావు,
అడ్వకేట్ విశాఖపట్నం,
9390777170

టెండరు ప్రకటన

మేడికొండూరు గ్రామపంచాయితీ కార్యాలయము

గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలము, మేడికొండూరు గ్రామపంచాయితికి 2025-2026 సం॥నకు గాను ఈ దిగువ చూపబడిన పోస్టులు నందు టెండరు పద్ధతి పై పనిచేయుటకు గాను సీల్డు టెండర్లు గ్రాంపంచాయితి కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే **ది:24-03-2025**వ తేదీ **ఉ॥గం॥11:00**ల వరకు స్వీకరించబడి అదే రోజు సాయంత్రము **3:00** గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు దిగువ చూపబడిన ధరావత్తు చెల్లించవలయును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా లేదా మార్పు చేయుటకు పంచాయితి కార్యదర్శి గారికి పూర్తి అధికారము గలదు .

వ.నెం.	వివరములు	టెండరు ధరావత్తు
1.	2025-26సం॥నకు గాను గ్రాంపంచాయతి నందు పనిచేయుటకు గాను (అనగా తేది : 01-04-2025 నుండి 31-03-2026 వరకు), స్వీపర్‌లు -12, ఎలెక్ట్రీషియన్ & ఎలెక్ట్రీషియన్ కం ఫిట్టర్-2 , మోటార్ ఆపరేటర్ -2, ట్రాక్టర్ డ్రైవర్ -1, క్లాప్ మిత్రాలు -7	100.00 (ప్రతి పోస్టు నకు)

ప్రదేశము: మేడికొండూరు
తేది: 19.03.2025

(సం॥) జి.నాగ సురేష్
పంచాయితి కార్యదర్శి
మేడికొండూరు గ్రామపంచాయతి

టెండరు ప్రకటన

డోకిపర్రు గ్రామపంచాయితి కార్యాలయము

గుంటూరు జిల్లా మేడికొండూరు మండలము, డొకిపర్రు గ్రామపంచాయితికి **2025-2026 సం॥**నకు గాను ఈ దిగువ చూపబడిన పోస్టులు నందు టెండరు పద్ధతి పై పనిచేయుటకు గాను సీల్డు టెండర్లు గ్రాంపంచాయితి కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే **ది:24-03-2025**వ తేదీ **ఉ॥గం॥11:00**ల వరకు స్వీకరించబడి అదే రోజు సాయంత్రము **3:00** గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు దిగువ చూపబడిన ధరావత్తు చెల్లించవలయును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా లేదా మార్పు చేయుటకు పంచాయితి కార్యదర్శి గారికి పూర్తి అధికారము గలదు.

వ.నెం.	వివరములు	టెండరు ధరావత్తు
1.	2025-2026సం॥నకు గాను గ్రాంపంచాయతి నందు పనిచేయుటకు గాను (అనగా ది : 01-04-2025 నుండి 31-03-2026 వరకు),స్వీపర్‌లు-5, ఎలెక్ట్రీషియన్ -1, పంపు ఆపరేటర్ -1 , ట్రాక్టర్ డ్రైవర్ -1, వాచ్ మన్ -1, క్లాప్ మిత్రాలు-5, షెడ్ మిత్రా -1	100.00 (ప్రతి పోస్టు నకు)

ప్రదేశము: డోకిపర్రు
తేది: 19.03.2025

(సం॥) పి. శ్రీనివాసరావు
పంచాయితి కార్యదర్శి
డోకిపర్రు గ్రామపంచాయితి

టెండరు ప్రకటన

భీమినేనివారిపాలెం గ్రామపంచాయితి కార్యాలయము

గుంటూరు జిల్లా మేడికొండూరు మండలము, భీమినేనివారిపాలెం గ్రామపంచాయితికి 2025-2026 సం॥నకు గాను ఈ దిగువ చూపబడిన సామానులు మరియు టెండరు పోస్టులు గాను సీల్డు టెండర్లు గ్రాంపంచాయితి కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే **ది :24-03-2025**వ తేదీ **ఉ॥గం॥11:00**ల వరకు స్వీకరించబడి అదే రోజు సాయంత్రము **3:00** గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు దిగువ చూపబడిన ధరావత్తు చెల్లించవలయును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా లేదా మార్పు చేయుటకు పంచాయితి కార్యదర్శి గారికి పూర్తి అధికారము గలదు.

వ.నెం.	వివరములు	టెండరు ధరావత్తు
1.	2025-2026సం॥నకు గాను ప్రజారోగ్య సామానులు, P.W.S సామానులు, ఎలెక్ట్రికల్ సామానులు, స్టేషనరీ సామానులు, ఆర్.ఒ.ప్లాంట్ సామానులు మరియు పారిశుద్ధ్య సిబ్బందికి యూనిఫాం, వగైరా సరఫరా చేయుటకు గాను	200.00 (ప్రతి సామానులకు గాను)
	2025-2026 సం॥నకు గాను గ్రాంపంచాయతి నందు పనిచేయుటకు గాను (అనగా ది:01-04-2025 నుండి 31-03-2026 వరకు), స్వీపర్ కం డ్రైన్ క్లీనర్ -2 , ఎలెక్ట్రీషియన్ -1 , మోటార్ ఆపరేటర్ -1, ఆర్.ఒ ప్లాంట్ ఆపరేటర్ -1 , క్లాప్ మిత్రా -1	100.00 (ప్రతి పోస్టునకుగాను)

ప్రదేశము: భీమినేనివారిపాలెం
తేది: 19.03.2025

(సం॥) సి.హెచ్. ప్రకాశరావు
పంచాయితి కార్యదర్శి
భీమినేనివారిపాలెం గ్రామపంచాయతి

విశాలాంధ్ర

పదిపరీక్షా కేంద్రాల ఆకస్మిక తనిఖీ

కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర - తెనాలి : మండల కేంద్రం కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని అన్ని పరీక్ష గదులను ఆమె పరిశీలించారు. పరీక్షాధికారులను పరిశీలకులను గురించి పరీక్షా నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ పరీక్షలు పకడ్బందిగా జరుగుతున్నాయని, ఇదే రీతిగా పరీక్షల చివరి వరకు ఉంటుందని తెలిపారు.

పల్నాడు ప్రాంతానికి మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు

– పల్నాట రైల్వే అభివృద్ధిలో ఫలించిన ఎంపీ లావు కృషి

విశాలాంధ్ర బ్యూరో - పల్నాడు జిల్లా: పల్నాడు ప్రాంతంలో ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా కేంద్ర ప్రభుత్వం మరో శుభవార్త తెలిపింది. రైల్వే ప్రమాదాలకు, ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపే విధంగా మూడుచోట్ల లెవెల్ క్రాసింగ్ గేట్లు వద్ద ఆర్ఓబి (రైల్వే ఓవర్ బ్రిడ్జిలను) కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. వీటి నిర్మాణానికి సంబంధించి గెజిట్‌ను రైల్వే శాఖ బుధవారం విడుదల చేసింది. పల్నాడులో ప్రజా సౌకర్యార్థం ఎల్‌సి గేట్లు వద్ద ఆర్ఓబీలు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు చొరవతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతిపాదనను రైల్వే శాఖకు పంపించడం జరిగింది. ఈ అభ్యర్థన మేరకు రైల్వేశాఖ మూడు ఆరోబీలను మంజూరు చేసింది.

మంజూరు అయిన ఆర్ఓబీల వివరాలు

గుంటూరు - నడికుడి సెక్షన్ లో..1. సత్తెనపల్లి - అమరావతి రోడ్ లో పెదకూరపాడు యార్డు వద్ద, ఎల్సీ నెంబర్: 27 వద్ద,2. వెన్నదేవి - కంకణాల పల్లి రోడ్లో..సత్తెనపల్లి - రెడ్డిగూడెం స్టేషన్ల మధ్య ఎల్సీ నెంబర్: 40 వద్ద.3.దాచేపల్లి - కేశనుపల్లి రోడ్లో... తుమ్మల చెరువు - నడికుడి స్టేషన్ల మధ్యలో ఉన్న ఎల్సీ నెంబర్: 81 వద్ద,

లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద ఆర్ఓబీలు మంజూరయ్యాయి.

పల్నాడువ్యాప్తంగా లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద జరిగే ప్రమాదాలు, నిరంతర ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా వీటి స్థానంలో ఆర్ఓబీలు మంజూరు చేయడం కోసం ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు చేసిన కృషి ఫలించింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి కృష్ణదేవరాయలు వీలు కుదిరినప్పుడల్లా కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులను, జిఎం, డిఆర్ఎం లను కలుస్తూ రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఈ మూడు ఆర్ఓ బీలు మంజూరు పట్ల సహకరించిన కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి శ్రీకృష్ణదేవరాయలు ధన్యవాదాలు తెలిపారు.

వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - గురజాల : గురజాల నగర పంచాయతీ పరిధిలో రెండు ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు మంజూరు జరిగింది. ఒకటి గురజాల కాగా మరొకటి జంగమహేశ్వరపురంలో నిర్మాణం జరుపుతారు. గురజాల కేంద్రంగా ఏర్పాటు కానున్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ కెపాసిటీ రూ5 లక్షలు ఉంది. ఇందుకు సంబంధించి 8 కోట్లు 30 లక్షల వ్యయంగా అంచనా విలువ వేశారు. స్థానిక ఎస్ సి బాలికల హాస్టల్ (జీఎసి కాలనీ) రహదారి జగనన్న కాలనీ సమీపంలో నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపన బుధవారం నిర్వహించారు. స్థానిక ఆర్డీవో మురళీ కృష్ణ, నగర పంచాయతీ కమీషనర్ వై వి ఎల్. శివన్నారాయణ రావు పాల్గొని భూమి పూజ నిర్వహించి. కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె. నగేష్, టిడిపి నాయకులు జమ్మి గుంపుల లక్ష్మీనారాయణ, అడపా శ్రీనివాసరావు నవులూరి పుల్లయ్య, నేలవల్లి బొ ల్లయ్య, పోటు నాగేశ్వరరావు,శరమాళ్ళ హనుమంతరావు, పాతూరి రామకృష్ణ, కత్తి ప్రసంగి, తవిటి నాగేశ్వరరావు, నెల్లూరి మల్లయ్య, నజీమూన్, సొలస కిషోర్, కౌన్సిలర్లు చాగంటి శ్రీనివాసరావు, కొట్టె శ్రీనివాసరావు, చింతకాయల కళ్యాణ్, జనసేన నాయకులు బి. శ్రీనివాసరావు, యు. నరసింహారావు, అంకారావు, బిజెపి నాయకులు పి. రామలింగేశ్వర రావు, జక్కా సత్యనారాయణ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకంలో భాగంగా ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణాలు జరుగనున్నాయి.

పేదవాడి పక్షాన ఎర్రజెండా పోరాటం

నేడు సీపీఐ ఆధ్వర్యంలో నివేశన స్థలాలు కోసం అర్జీలు స్వీకరణ

విశాలాంధ్ర-పెదకాకాని : పేదలకు నివేశన స్థలాల కోసం ఈ నెల 20వ తేదిన సీపీఐ ఆధ్వర్యంలో అర్జీలు స్వీకరించనున్నట్లు ఆ పార్టీ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ తెలిపారు. అర్హులైన నిరుపేదలకు పట్టణాలలో రెండు సెంట్లు పల్లెలలో మూడు సెంట్లు స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం మంత్రి వర్గ సమావేశంలో తీర్మానం చేసి, జీఓ విడుదల చేసిందన్నారు. ఆ జీఓ ప్రకారం అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ పెదకాకాని సెంటర్‌లో గల సీపీఐ కార్యాలయం వద్ద అర్జీలు వ్రాసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు జిల్లా సీపీఐ కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ హాజరై ప్రారంభిస్తారని తెలియజేశారు. పేదవాడి పక్షాన ఎర్రజెండా పోరాడుతూనే ఉంటుందన్నారు. ఆనాటి సీపీఐ ప్రధాన కార్యదర్శి చండ్ర రాజేశ్వరరావు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా భూమిలేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, రైతులకు సాగు భూములు పంచి పెట్టిన ఘనత సీపీఐకే దక్కుతుందన్నారు. 20వ తేదీన పెదకాకాని పేరంటాలమ్మ గుడి వద్ద గల సీపీఐ కార్యాలయం వద్ద అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాల అర్జీలను రాస్తారని, అర్హులైన వారు ఉదయం 8 గంటలకు వచ్చి అర్జీలు నమోదు చేయించుకోవాలని కోరారు. పెదకాకాని మండల తహశీల్దార్ కార్యాలయంలో 21వ తేదీన అర్హులైన ఇళ్ళ స్థలాల లబ్ధిదారులతో అర్జీలను అందించడం జరుగుతుందని కనుక అర్హులైన పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి రెంటాల కుమారి, దర్శి లింగారావు, రామిశెట్టి శ్రీనివాసరావు, మండే రవీంద్రబాబు, షేక్ ఆశాభీ, సిహెచ్ విజయలక్ష్మి నాయుడు, గంగా, ఆర్దల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అనధికార తాగునీటి తరలింపు నిలిపివేయాలి : కమిషనర్

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ రిజర్వాయర్ల నుంచి అనధికారికంగా తాగునీటి తరలింపును నిలిపివేయాలని, తమ రోజువారీ పర్యటనల్లో, ఆకస్మికంగా రిజర్వాయర్లను తనిఖీ చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టంచేశారు. స్థానిక బీఆర్ స్టేడియం రిజర్వాయర్‌ను కమిషనర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ట్యాంకర్ల ద్వారా నీటి తరలింపును పరిశీలించి, రిజిస్టర్ ప్రకారం ఆయా ట్యాంకర్లు నీటి సరఫరా చేసినట్లు నమోదు చేసిన ప్రగతి నగర్‌కు నేరుగా వెళ్లి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్‌లో ట్యాంకర్ల ట్రిప్పుల నమోదు నిర్లక్ష్యంపై సంబంధిత ఆప్కాస్ ఉద్యోగిని తక్షణం సదరు విధుల నుంచి తొలగించి ఇతర విభాగంలో విధులు కేటాయించాలని ఎస్ఈని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుత వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరాపై ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రిజర్వాయర్ల నుంచి ట్యాంకర్ల ద్వారా నీటి అనధికార విక్రయాలు చేస్తున్నారని, తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆకస్మికంగా రిజర్వాయర్ల తనిఖీలు చేస్తామన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాల్సి వస్తే ట్యాంకర్ నంబర్, డ్రైవర్ వివరాలు, ట్రిప్పులు, సరఫరా చేసిన ప్రాంతం, ప్రజల సంతకాలు, ఫోన్ నంబర్లను పక్కాగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. కీలకమైన త్రాగునీటి సరఫరాలో నిర్లక్ష్యంగా ఉంటే ఇంజినీరింగ్ అధికారులపై కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. బీఆర్ స్టేడియం రిజర్వాయర్‌లో పైప్ లైన్ లీకు మరమత్తు చేపట్టి నీటి వృధాని అరికట్టాలన్నారు. సుద్దపల్లి డొంక రోడ్ ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. బాలాజీ నగర్‌లో ఖాళీ స్థల యజమానులకు నోటీసులు ఇవ్వాలని, రాజీవ్ గృహకల్ప, యానాదీ కాలనీల్లో నూతన డ్రైన్, రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని ఏఈని ఆదేశించారు. మూడు వంతెనల వద్ద ఆర్డీపీ మేరకు జరిగిన విస్తరణ ప్రభావిత భవనాల తొలగింపు పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న మిగిలినవి కూడా తొలగించాలని, రైల్వే ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని, వారి వైపు నుంచి చేపట్టాల్సిన పనులను పూర్తి చేయాలని డీఈఈని ఆదేశించారు. పర్యటనలో కార్పొరేటర్ చిష్టి, డీఈఈ నాగభూషణం, ఎస్ఎస్ రాంబాబు పాల్గొన్నారు.

లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు

- ఆర్థికాభివృద్ధి రేటులో జిల్లాను ముందంజలో ఉంచాలి

- కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : ప్రభుత్వం ప్రజల జీవనోపాదులను మెరుగుపర్చి పేదరికాన్ని తగ్గించాలన్న లక్ష్యంతో అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలకు, పరిశ్రమల ప్రోత్సాహానికి నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేసి ఆర్థిక అభివృద్ధి రేటులో జిల్లాను ముందంజలో ఉండేలా బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మం దిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిసెంబరు త్రైమాసికంకు సంబంధించిన జిల్లా కన్సల్టేటివ్ కమిటీ సమావేశం(డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం(డీఎల్ఆర్సీ) బుధవారం జరిగింది. జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 2024 - 25లో భాగంగా 2024 డిసెంబరు 31 త్రైమాసికం వరకు సాధించిన పురోగతి వివరాలను కలెక్టర్‌కి లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్ రెడ్డి తెలియజేస్తూ వ్యవసాయ రంగానికి రూ.13,613.86 కోట్ల రుణ లక్ష్యానికి రూ.12,565.67 కోట్లు(92.30శాతం), ఎంఎస్ఎంఈ రంగానికి రూ.9,495.21 కోట్లు రుణ లక్ష్యానికి రూ.8,792.15 కోట్లు(92.59 శాతం) మొత్తంగా ప్రాధాన్యత రంగానికి రూ.24,501.93 కోట్ల రుణ లక్ష్యానికి రూ.21,855.44 కోట్ల (89.19 శాతం) సాధించామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రుణ పథకాలైన పీఎం విశ్వకర్మ పథకంలో 2025 మార్చి 7వ తేది నాటికి 417 మందికి రుణాలు అందజేసినట్లు, పీఎం సూర్యఘర్ పథకం ద్వారా 1041 మందికి రుణాలు ఇచ్చినట్లు, పీఎంఈజీపీ పథకం ద్వారా 112 మంది లబ్ధిదారులకు (110 శాతం లక్ష్యం సాధించినట్లు) అలాగే పీఎంఎఫ్ ఎంఈ పథకం ద్వారా 31 మంది లబ్దిదారులకు రుణాలు అందించినట్లు తెలిపారు. సమావేశం అజెండా అంశాలపై జరిగిన చర్చ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలోను ఒక పారిశ్రామికవేత్త నినాదంతో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో రాయితీతో స్వయం ఉపాధి పథకాల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నందున దీనికి అనుగుణంగా బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలన్నారు. కౌలు రైతులకు తప్పనిసరిగా అన్ని బ్యాంకులు ముఖ్యంగా ఎస్బీఐ, పీఎన్బీ, ఇండియన్ బ్యాంకు నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలన్నారు. కౌలు రైతులకు రుణాలు మంజూరులో చాలా బ్యాంకర్లు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించటంలో వెనుకబడి ఉన్నాయన్నారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను గమనించి వ్యవసాయ శాఖ అధికా రులను సమన్వయం చేసుకుంటూ పంటలు సాగు చేస్తున్న కౌలు రైతులకు రుణాలు మంజూరు చేసేలా బ్యాంకర్లు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం రాయితీతో బీసీ, ఎస్సీ, ఈడబ్ల్యుఎస్, మైనార్టీలకు స్వయం ఉపాధి పథకాలకు ఆన్‌లైన్‌లో వచ్చిన దర ఖాస్తులను గ్రామాల్లో ఎంపీడీఓలు, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్లను సమన్వయం చేసుకొని అర్హులను గుర్తించి నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ఆమోదించిన రుణాలు మంజూరు చేసి యూనిట్లు గ్రౌండింగ్ అయ్యేలా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు.

వసుంధర డైమండ్ రూఫ్ 10వ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం

- సామాజిక సేవా సంస్థలకు రూ. 15 లక్షలకు పైగా ఆర్థిక సహాయం

విశాలాంధ్ర- విజయవాడ (లబ్బీపేట) : వసుంధర డైమండ్ రూఫ్ విజయవాడ షోరూమ్ ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా 8 నెలల పాటు జరిగే వార్షికోత్సవ వేడుకలు ఘనంగా మొదలయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖామాత్యులు గుమ్మడి సంధ్యారాణి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వసుందర డైమెండ్ రూఫ్ వారు విజయవాడ షోరూమ్ నందు మార్చి 19, 20 తేదీలలో ఆభరణాల కంచిపట్టు శారీస్ ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసారు. ఈ ఎగ్జిబిషన్ నందు 2 లక్షలు ఆపై కొనుగోలుపై లక్కీ డ్రాలో డైమండ్ రింగ్ అందిస్తున్నారు. వార్షికోత్సవ వేడుకలో భాగంగా విజయ మేరి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఫర్ ద బ్లైండ్, కేర్ , షేర్ చారిటబుల్ ట్రస్ట్, ఆషా జ్యోతి హ్యాండిక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ, మరనత్ విముక్తి చారిటీస్, చుక్కపల్లి చారిటబుల్ ట్రస్ట్, విద్యాలయ చిల్డ్రన్ హోమ్ ఫర్ గరల్స్ సంస్థలకు రూ. 15 లక్షల ఆర్థిక సహాయాన్ని శిశు సంక్షేమ శాఖామాత్యులు గుమ్మడి సంధ్యారాణి చేతులమీదుగా అందజేసారు. ఈ కార్యక్రమానికి ముందుగా వసుందర డైమండ్ రూఫ్ మహిళా కస్టమర్లచే ఆభరణాల ప్రదర్శన ర్యాంప్ వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులతో పాటు వినియోగదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వసుందర డైమండ్ రూఫ్ మేనేజింగ్ డైరెక్టర్ వసుందర మాట్లాడుతూ తమ సంస్థను హైదరాబాద్లో ప్రారంభించి 28 సంవత్సరాలు అయిందని, ఆనాటి నుండి కూడా వినియోగదారుల ఆదరాభిమానాలతో దినదినాభివృద్ధి చెందిందని, అపూర్వమైన డిజైన్లకు, నాణ్యతకు మరియు వినియోగదారుల సంతృప్తికి వసుందర డైమండ్ రూఫ్కు ఒక ప్రత్యేక గుర్తింపును పొందిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వసుందర డైమండ్ రూఫ్ విజయవాడ షోరూమ్ హెడ్ అట్లూరి మేఘన స్వాగతం పలికారు. మరియు వందన సమర్పణ చేశారు.

నగరంలో కోర్టు చిత్ర బృందం సందడి

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : నగరంలో కోర్టు చిత్ర బృందం సందడి చేసింది. కోర్టు చిత్రాన్ని విజయవంతం చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పేందుకు విజయయాత్ర చేపట్టామని,ప్రతి థియేటర్లో ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన సంతోషాన్ని కలిగిస్తుందని చిత్ర బృందం పేర్కొంది... యువత కోర్టు చిత్రాన్ని అమితంగా ఇష్టపడుతుందని, ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా చూడవలసిన కథ చిత్రమని కోర్టు చిత్ర బృందం తెలిపింది. కోర్టు చిత్రం విజయోత్సవంలో భాగంగా విజయవాడ లోని ప్రముఖ హోటల్లో ఆ చిత్ర బృందం సందడి చేసింది. ఈ సందర్భంగా నటుడు శివాజీ మాట్లాడుతూ ...చిత్రాన్ని సక్సెస్ చేసినందుకు ప్రేక్షకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. 13 ఏళ్ల తర్వాత వెండి తెరపై రీ ఎంట్రీ ఇచ్చానని,. మంగపతి క్యారెక్టర్ ప్రేక్షకుల మనసులో ఎప్పటికీ నిలిచి ఉంటుందన్నారు. పోక్సో యక్ట్ గురించి, మైనర్లు ప్రేమించుకుంటే ఏమవుతుంది అనే కథపై ఈ చిత్రం ఉంటుందన్నారు. ప్రొడ్యూసర్ నాని ఈ చిత్రాన్ని తీయడం, ఈ చిత్రంలో నటించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం నటుడు ప్రియదర్శి మాట్లాడుతూ నాచురల్ స్టార్ నాని ప్రొడక్షన్ లో వాల్ పోస్టర్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని తెరపైకి ఎక్కించారని,ఈ చిత్రంలో అవకాశం రావడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. పోక్స్ ఆక్ట్ గురించి ఈ చిత్రంలో చాలా బాగా చూపించారని, విదేశాల్లో సైతం సినిమా బ్లాక్ బస్టర్ అయిందన్నారు. అనంతరం దర్శకుడు రామ్ జగదీష్ మాట్లాడుతూ ఈ చిత్రం తీసే ముందు ఎంతోమంది న్యాయవాదులను కలిశానని,.ఫోక్సోకి సంబంధించిన కేసులను స్టడీ చేశానని,రియాల్టీ కి దగ్గరగా ఈ చిత్రాన్ని నిర్మించామని చెప్పారు. హీరో హీరోయిన్లు ఈ చిత్రానికి ప్రాణం పోశారని,.నటుడు శివాజీ మంగపతి క్యారెక్టర్ లో జీవించారన్నారు. అనంతరం హీరో రోషన్,హీరోయిన్ శ్రీదేవి మాట్లాడుతూ కోర్టు చిత్రాన్ని విజయవంతం చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పేందుకు విజయయాత్ర చేపట్టామని,ప్రతి థియేటర్లో ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన సంతోషాన్ని కలిగిస్తుందన్నారు.

సర్వతోముఖాభివృద్ధితోనే స్వర్ణాంధ్ర సాధ్యం

షిల్లాంగ్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ శివాజీ

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో బుధవారం బీఏ(ఐఏఎస్) విభాగం ఆధ్వర్యంలో ది డెవలప్మెంట్ మోడల్స్ ఆఫ్ అమరావతి అండ్ హైదరాబాద్ ఏ హిస్టారికల్ ఆస్పెక్ట్ అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సుకు షిల్లాంగ్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ శివాజీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విజన్ 2020 పేరుతో అభివృద్ధికి సంబంధించిన భవిష్యత్తును అంచనావేసి ప్రణాళికా బద్ధంగా హైదరాబాద్ను ప్రపంచపటంలో నిలబెట్టిన పాలనాదక్షులు చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు.. కేవలం 15 సంవత్సరాలలో విజన్ 2020 అమలు చేసిన నాయకత్వ పటిమ ఉన్న వ్యక్తికి స్వర్ణాంధ్ర 2047 సాధించటం కష్టమేమీ కాదన్నారు. కేఎల్ బీఏ(ఐఏఎస్) విభాగాధిపతి డాక్టర్ బి.శివనాగయ్య మాట్లాడుతూ నిర్దిష్టమైన మౌలిక వసతులు కల్పనతోనే ఏ రంగమైనా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మళ్ళీ అమరావతి అభివృద్ధికి 2047 స్వర్ణాంధ్ర డాక్యుమెంటును తయారుచేసి అభివృద్ధిని పరుగులు తీయిస్తున్నారన్నారు. నేటి తరం యువత వీరిని ఆదర్శంగా తీసుకుని తమ జీవితాలకు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని చేరుకోవడానికి మార్గాలను అన్వేషించుకోవాలన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రజాపతి కార్యక్రమానికి స్వాగతం పలకగా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.సాయికుమార్ వందన సమర్పణ చేశారు. ఉప విభాగాధిపతి డాక్టర్ కె.అనిల్ కుమార్, కాంపిటేటివ్ పరీక్షల శిక్షణ విభాగాధిపతి పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి దివ్యాంగుల కత్తి సాము పోటీలకు స్ఫూర్తి ఎంపిక

విశాలాంధ్ర-గన్నవరం : ఈ నెల 28 వ తేదీ నుండి 31 వరకు ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ లో జరుగబోయే జాతీయ స్థాయి దివ్యాంగుల కత్తి సాము(ఫెన్సింగ్) పోటీలకు గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల ప్లస్ లో ప్రథమ సంవత్సరం బై.పి.సి పూర్తి చేసిన చిట్టిపోతుల స్ఫూర్తి ఎంపికైనట్లు శిక్షకులు శిక్షకులు, వ్యాయామ విద్య సహాయకులు ధనియాల నాగరాజు బుధవారం నాడు పత్రికలకు తెలిపారు. నంద్యాల లో జరిగిన రాష్ట్రస్థాయి దివ్యాంగుల కత్తి సాముపోటీలలో స్ఫూర్తి అసమాన క్రీడా నైపుణ్యం ప్రదర్శించి పసిడి పతకం కైవసం చేసుకున్నట్లు నాగరాజు తెలిపారు. . ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి కత్తి సాము పోటీలకు ఎంపికైనందుకు స్ఫూర్తిని ఉత్తమ శిక్షణ ఇచ్చి ప్రోత్సాహిస్తున్న ధనియాల నాగరాజు ను గుడివాడ ఉప విద్యాశాఖధికారి కొండా రవి కుమార్, ప్రిన్సిపాల్ గొట్టం వెంకట రవి బాబు, గన్నవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే.వి.ఆర్ కిషోర్ అభినందించారు.

మిక్ కళాశాలలో జాతీయ స్థాయి సమావేశం

విశాలాంధ్ర- కంచికచర్ల: స్థానిక మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ ప్రతి ఏటా నిర్వహించే జాతీయ స్థాయి సాంకేతిక సమావేశం ఆగమ 2025 బుధవారం ఘనంగా నిర్వహించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. వంశీ కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలేజీల నుండి 540మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు పేపర్ ప్రజెంటేషన్, క్విజ్, కోడింగ్, హాకథాన్ వంటి పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రశంసా పత్రాలను అందించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వంశీ కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సి.ఇ. ఓ. డి. పాండురంగా రావు, మేనేజ్మెంట్ మెంబర్ ఎం. సుహాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ టి. వంశీ కిరణ్, ఆగమ 2025 కో ఆర్డినేటర్ లు డాక్టర్ సి. హెచ్. పుల్లారావు, మెకానికల్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. సురేంద్రనాథ్, వివిధ విభాగాధిపతు లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజలకు యోగా శిక్షణ మరింత చేరువ కావాలి

జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ బీఎస్ కృష్ణవేణి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గ్రామీణ ప్రజలకు యోగా శిక్షణ చేరువ కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ బీఎస్ కృష్ణవేణి సూచించారు. శాస్త్రీయ అవగాహన, పని శోధనతో యోగా శిక్షణ నిర్వహించాలన్నారు. స్థానిక సంపత్నగర్లో ఉన్న చైతన్య వాహిని యోగా హాలు నందు ఇండియన్ యోగా అసోసియేషన్ రాష్ట్ర చాప్టర్ సెక్రటరీ తూములూరి రవి అధ్యక్షతన జాతీయ స్థాయి ఇండియన్ యోగా అసోసియేషన్ రాష్ట్ర శాఖ కార్యాలయం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ ఇండియన్ యోగా అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ గుంటూరులో ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ యోగా శిక్షణ వల్ల ఆ గ్రామీణ ప్రజలకు విశేష ఫలితాలు కనపడతాయన్నారు. అవగాహన యోగా కేంద్రం ప్రధాన యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ బాబా రామ్‌దేవ్‌జీ, ఆచార్య రవిశంకర్ లాంటి మహనీయులెందరో నాయకత్వ స్థాయిలో జాతీయ స్థాయి ఇండియన్ యోగా అసోసియేషన్ రాష్ట్ర శాఖ నిర్వహించబడుతుందన్నారు. అసోసియేషన్ అకాడమీ కన్వీనర్ విష్ణు భగవత్ ఆచార్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ గ్రామంలో..ప్రతి పట్టణంలో ఇండియన్ యోగా అసోసియేషన్ శాఖలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెమ్మా నాగేశ్వరరావు, పగడాల చంద్రశేఖర్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

విశాలాంధ్ర-దుర్గి: మండలంలోని ప్రతి పాడి రైతు తమ పశువులకు తప్పకుండా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని దుర్గి పశువైద్యాధికారి డా.డి. దిలీప్ అన్నారు. బుధవారం స్థానిక పశువైద్యశాలలో ఆయన జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకములో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ఈనెల 30వ తేదీ వరకు దుర్గి పశువైద్య శాల పరిధిలోని గ్రామాల్లో జరుగుతుందని తెలిపారు. తీవ్రమైన జ్వరం, నీరసం, నోటి నుండి తీగల మాదిరి చొంగ, నోరు, కాలి గిట్టల మధ్య పుండ్లు, కొద్ది పాటి ఎండకు కూడా రొప్పడం, చూడి పశువులు ఈసుకు పోవడం గాలికుంటు వ్యాధి లక్షణాలన్నారు.ఈ వ్యాధి సోకిన పాడి పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గుతుందని, పాలు త్రాగే దూడలలో మరణాలు,వైద్యం నిర్లక్ష్యం చేసే పశువులు చనిపోవటం, రైతుకు ఆర్థిక నష్టం వ్యాధి వలన కలిగే నష్టాలు. అందుకే ముందస్తు చర్యల్లో భాగంగా పశువులకు నివారణ టీకాలు వేయించాలని కోరారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మార్కెట్‌లోకి పేదవాడి ఫ్రిజ్‌లు

విశాలాంధ్ర-తాడికొండ : వేసవికాలం వచ్చేసింది. అధిక ఉష్ణోగ్రత, ఉక్కపోతతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. దాహం తీర్చుకునేందుకు పేదలు పేదవాడి ఫ్రిజ్‌లైన మట్టి కుండలను ఆశ్రయిస్తు న్నారు. మార్కెట్లోకి మట్టి కుండలు వచ్చాయి. సైజును బట్టి కుండల అమ్మకాలు జరుగుతున్నాయి. మోతడక గ్రామ ంలో శాలివాహనులు మట్టి కుండలను తయారుచేసి అమ్మకాలు జరుపుతున్నారు. రకరకాల డిజైన్లు ఆకారాలతో కుండలను తయారు చేస్తున్నారు. సైజులను బట్టి ధర నిర్ణయిస్తు న్నారు. కనిష్ట ధర రూ.150 నుంచి గరిష్ట ధర రూ.400 వరకు పలుకుతుంది. రిక్షాలపై కుండలను వేసుకొని గ్రామాలలో అమ్మకాలు జరుపుతున్నారు. అన్ని రకాలుగా ఆరోగ్యానికి మంచిది కావడంతో పేదలు కుండలను కొనేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

కెజిబివి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోండి

ప్రిన్సిపాల్ ఆశాజ్యోతి

విశాలాంధ్ర-దుర్గి: 2025-2026 విద్యా సంవత్సరానికి గాను మండల కేంద్రమైన దుర్గిలోని కస్తూర్బా గాంధీ గిరిజన బాలికా విద్యాలయం (కెజిబివి) లో న్యూ అడ్మిషన్స్ 6,11 తర గతుల్లో ప్రవేశం కోసం, 7, 8, 9,10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుంచి ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు దుర్గి కెజిబివి ప్రిన్సిపాల్ ఆకుల ఆశాజ్యోతి బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తులు మార్చి 22 నుంచి ఏప్రిల్11 వరకు అందుబాటులో ఉంటాయన్నారు.

రెంటచింతలలో చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-రెంటచింతల: పల్నాటి అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యే కేంద్రమైన రెంటచింతలలో ఏడే ళ్లుగా చలివేంద్రం ఏర్పాటు చేయ టం అభినందనీయమని తహశీ ల్దార్ యం. అర్జున్ నాయక్ తెలి పారు. స్థానిక ఫ్రెండ్స్ ఇన్ నీడ్ ఫౌండేషన్ సంస్థ అధ్యక్షుడు పేరం చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహశీల్దార్ ప్రారంభించారు. గొంటు ఆదిరెడ్డి, వీఆర్వోలు నాసర్ రెడ్డి, విఘ్నేష్, నాసరయ్య, అబ్బురాం పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-పెదనందిపాడు : పెదనందిపాడు వద్ద నల్లమడవాగులో బుధవారం గుర్తుతెలియని మృతదేహం ఉందని తెలుసుకున్న స్థానిక ఎస్సై మధుపవన్ సంఘటన స్థలాన్ని చేరుకొని మృత దేహాన్ని పరిశీలించారు. సుమారు 50 సంవత్సరాలు కలిగిన వ్యక్తి నీలరంగు ఫుల్ హాండ్స్ టీషర్టు, నీలరంగు జీన్ ప్యాంట్ కలిగిఉన్నాడని, ఎవరైనా గుర్తుపట్టిన యెడల 9440900872 నెంబరుకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మృతదేహాన్ని బాపట్ల ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించినట్లు ఎస్సై మధు పవన్ తెలిపారు.

జిల్లా కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు బుధ వారం నకరికల్లు మండలంలో పర్య టించారు. ఈ సందర్భంగా నకరికల్లు మండలం కండ్లకుంట గ్రామంలో చేపడుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను తనిఖీ చేశారు. భూములు రిసర్వే ప్రక్రియను గడువు లోపల పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ భూములు రి సర్వే ప్రక్రియ వల్ల సమస్యలు ఏమైనా ఉన్నాయా, సక్రమంగా కొలతలు వస్తున్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమన్నా ఉత్పన్నమైతే సంబంధిత అధికారులను కలిసి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారిణి మధు కీర్తి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూ లలిత కళల విభాగంలో బాలు చిత్రాల ప్రదర్శన

విశాలాంధ్ర-మంగళగిరి : నేటి వర్ధమాన కళాకారులకు ఈనాడు ఆర్టిస్ట్ బాలు ఆదర్శమని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆర్ట్స్, కామర్స్, లా కళాశాల ప్రాచార్యులు ఆచార్య ఎం.సురేష్ కుమార్ కొనియాడారు. బుధవారం ఈనాడు దినపత్రికలో రెండు దశాబ్దాలకుపైగా ఇల్లి స్ట్రేటర్‌గా సేవలు అందించి, ఉద్యోగ విరమణ పొందిన విఖ్యాత ఆర్టిస్ట్ బాలు చిత్రాల ప్రదర్శనను వర్సిటీ లలిత కళా విభాగం ఏర్పాటు చేసింది. ఈ ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా ఆర్ట్స్, కామర్స్, లా కళాశాల ప్రాచార్యులు ఆచార్య ఎం.సురేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆచార్య ఎం.సురేష్ కుమార్ మాట్లాడుతూ వర్సిటీలోని లలిత కళ విభాగంలో విద్యార్థులకు కళా రంగంపై ఆసక్తి పెరిగేలా, మెలకు వలను తెలియజేసేలా కార్యక్రమాలను రూపొందించడం కొనియాడదగినదని అన్నారు. ఇల్లిస్ట్రేటర్ బాలు కళా విద్యను నేర్చుకుంటున్న విద్యార్థులకు పలు విలువైన సూచనలు చేశారు. అందులో భాగంగానే ప్రప్రథమంగా ఈనాడు ఆర్టిస్ట్ బాలును ఆహ్వానించి పలు విలువైన కళాత్మక విద్య అంశాలను సంగ్రహించి ఆయనను సన్మానించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో విఖ్యాత చిత్ర కళాకారులు బండి కోళ్ల జాన్ రత్నబాబు, బి.శేఖర్ బాబు, కాకాని శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-గురజాల: వేసవికాలం ప్రారంభం కావడంతో ప్రభుత్వం చలి వేంద్రాలు ఏర్పాటును చేపడుతున్నది. దీనిలో భాగంగా రెవెన్యూ శాఖ చలివేంద్రా లను ఏర్పాటు చేస్తుంది. బుధవారం గురజాలలో చలివేంద్రం ఏర్పాటు జరిగింది. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆర్డీవో మురళీకృష్ణ ప్రారంభించారు.తహసీల్దార్ కె.నగేష్, డిప్యూటీ తహసీల్దార్ డి. శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ ఆర్.శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా పునీత జోజప్ప ఆలయ మహోత్సవం

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని జలాల్‌పురం గ్రామం పునీత జోజప్ప మహోత్సవంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. దివ్యవాణి ఛానల్ రెండు రాష్ట్రాల డైరెక్టర్ తుమ్మ వేళంగిరెడ్డి ఫాదర్, పాటిబండ్ల ముగ్గురు రాజుల దేవాలయం విచారణ గురువులు చిన్నాబత్తిని హృదయ్యుమార్, సహాయ గురువులు నందిగం సురేష్లు ముఖ్య అతిథులుగా పాల్గొని బుధవారం మహోత్సవ సమష్టి పూజాబలి నిర్వహించి మాట్లాడారు.బాలయేసు యువజన నాట్యమండలి ఆధ్వర్యంలో ప్రదర్శించిన రాక్షస రాజ్యం సాంఘిక నాటకం అలరించింది. శనికొమ్ము శౌరెడ్డి ఫాదర్, రుద్రపోగు బాలస్వామి, కాశిరెడ్డి జోసఫ్‌రెడ్డిలు దివ్యపూజాబలిలో పాల్గొని ఒత్తులు సమర్పించిన వారిని ఆశీర్వదించారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో విత్తనముల రక్షణ కొరకే విత్తన గుళికల విధానం

విశాలాంధ్ర-నరసరావుపేట: నరస రావుపేటలోని ప్రకృతి వ్యవసాయ జిల్లా కార్యాలయంలో సిబ్బందికి రావిపాడు రోడ్డులోని బృందా వనంలో మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా చివరి రోజు పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే.అమల కుమారి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులలో కూడా రైతులు భూమిని కప్పి ఉంచే విధానం లో భాగంగా విత్తన గుళికల విధానం గురించి తెలియజేశారు. వేసవికాలంలో ప్రతి రైతు తనకున్న మొత్తం పొలంలో ఈ విత్తన గుళికల విధానం ఆచరించడం ద్వారా భూమిలో ఉన్నటువంటి తేమ శాతం, కార్బన్ శాతం ఆవిరి కాకుండా ఉంటుందని చెప్పారు. వర్షాధారం భూమి ఉన్న ప్రతి రైతు తన పొలంలో ఈ విధానం ఆచరించవచ్చని దీనివలన రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతు దని అంతేకాకుండా వేసవిలో కూడా తన కుటుంబానికి అవసరమైన ఆకు కూరలు, కూరగాయలు లభిస్తాయని పశువులకు మేత కూడా లభిస్తుందన్నారు. జిల్లా అడిషనల్ ప్రాజెక్టు మేనేజర్ ప్రేమ్ రాజు, స్టేట్ ఎన్ ఎఫ్ ఏ లు మన్విష లక్ష్మి, జిల్లా శిక్షకుడు సైదయ్య, ఎన్ఎఫ్ఏలు నందకుమార్, అప్పలరాజు, జిల్లా ట్రైనర్స్ జయలక్ష్మి, బాజీ బాబు, శివలక్ష్మి, తిరుపతిరావు, మధుబాబు, బేబీ రాణి, వినోద, శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

విశాలాంధ్ర-తాడేపల్లి : కుటుంబ కలహాలు నేపథ్యంలో వారం క్రితం భార్య తరపు బంధువులు దాడి చేయడంతో గాయపడి విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. తాడేపల్లి ఎస్సై జె.శ్రీనివాసరావు కథనం ప్రకారం తాడేపల్లి ఎన్టీఆర్ కట్టపై నివాసం ఉండే దుర్గా కిషోర్ (32) అదే ప్రాంతానికి చెందిన నాగేశ్వరికి 8 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు కలిగారు. కుటుంబంలో వచ్చిన చిన్నపాటి కలహాలను దృష్టిలో పెట్టుకొని వారం రోజుల క్రితం భార్య నాగేశ్వరితో పాటు అత్త తిరుమలదేవి, బామ్మర్ది రమేష్, తాడేపల్లి ఎన్టీఆర్ కట్టపై నివాసం ఉంటున్న దుర్గా కిషోర్‌పై దాడి చేశారు. కళ్ళలో కారం కొట్టి విపరీతంగా కొట్టారు. తీవ్రమైన గాయాలతో బాధితుడు విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. తన మరణానికి కారణం తన భార్య, అత్త, బామ్మర్ది కారణమని మరణ వాంగ్మూలం ఇచ్చి చనిపోయాడు. అధికార పార్టీ నాయకులు రంగ ప్రవేశం చేసి కేసు నీరుగార్చడానికి ప్రయత్నిస్తున్నారని మృతుడి తరుపు బంధువులు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన నిర్వహించారు. తాడేపల్లి సీఐ బి. కళ్యాణ్ రాజు కేసు విచారిస్తున్నారు.

ఉచిత పరికరాలు, కరెంట్ ఇవ్వాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నాయి బ్రాహ్మణ చేతి వృత్తిదారులకు ఉచిత పరికరాలు, ఉచిత కరెంట్ ఇవ్వాలని బీసీ జన సైనికులు చిరంజీవులు, నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం గుంటూరు పట్టణంలోని ఓ హోటల్ నందు బీసీ జనసేన నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవులు, నరసింహారావులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నాయి బ్రాహ్మణులపై ప్రత్యేక దృష్టి సారించి చేతివృత్తి పరికరాలు, ఉచిత కరెంటు ఏర్పాటు చేయాలని కోరారు. గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులందరూ సహకరించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో నిరంతరం శ్రమ చేసే చేతివృత్తిదారులకు కూటమి ప్రభుత్వం ఉచిత పరికరాలు, ఉచిత కరెంట్ అందజేసి ఆర్థికంగా బలోపేతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో బీసీ జనసేన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రకాష్ నగర్‌లో ఫ్రెండ్లీ పోలీస్

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి పట్టణంలోని ప్రకాష్ నగర్‌లో బుధవారం సాయంత్రం ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమం ఎస్సై జె.శ్రీనివాసరావు నిర్వహించారు. సందర్భంగా ఆయన స్థానికులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు సామరస్య పూర్వకంగా మెలగాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలు ప్రజల దృష్టికి వస్తే తమకు తెలపాలని చెప్పారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు.